TGTEL/26/A4985

# ఆదాబ్ సైబరాబాద్

www.adaabcyberabad.com
epaper.adaabcyberabad.com
adaabcyberabad@gmail.com

ADAAB CYBERABAD

ఎడిటర్ : బిల్లాల్‌పూర్‌సారా శివ కుమార్ సంపుటి : 1 సంచిక : 34 సోమవారం,17 ఆగస్టు, 2026 పేజీలు - 4 వెల: 5/-

EDITOR : BILLALPURSARA SHIVA KUMAR VOLUME : 1 ISSUE: 34 17-08-2026 (MONDAY) PAGES: 4 RS : 5/-

## హైదరాబాద్ సిటీ పోలీస్‌లో పోస్టులు

### 150 స్పెషల్ పోలీస్ ఆఫీసర్ పోస్టులకు తాత్కాలిక ప్రాతిపదికన భర్తీ




హైదరాబాద్ సిటీ పోలీస్ శాఖలో ఖాళీగా ఉన్న 150 స్పెషల్ పోలీస్ ఆఫీసర్ పోస్టులను తాత్కాలిక ప్రాతిపదికన భర్తీ చేసేందుకు అధికారులు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నారు. మాజీ సైనికులు, మాజీ పారామిలిటరీ బలగాలు, రిటైర్డ్ పోలీసు సిబ్బంది ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. 150 స్పెషల్ పోలీస్ ఆఫీసర్ పోస్టులు : నిబంధనల ప్రకారం, హైదరాబాద్ సిటీ పోలీస్ శాఖలో ఖాళీగా ఉన్న 150 స్పెషల్ పోలీస్ ఆఫీసర్ పోస్టులకు దరఖాస్తు చేసుకునేందుకు మాజీ సైనికుల వయస్సు 58 సంవత్సరాల లోపు ఉండాలి. ఈ నేపథ్యంలోనే రిటైర్డ్ పారామిలటరీ, పోలీసు సిబ్బంది పదవీ విరమణ పొందిన రెండేళ్లలోపు వారై ఉంటేనే అర్హులు. వీరికి గరిష్ట వయోపరిమితి 62 ఏళ్లు ఉంటుంది. ఎంపికైన వారికి నెలకు రూ. 26,000 చొప్పున గౌరవ వేతనం చెల్లిస్తారు. అప్లై చేసుకునేందుకు ఈ పత్రాలు తప్పనిసరి : ఈ ఉద్యోగాలకు ఆసక్తి గల అభ్యర్థులు డిశ్చార్జ్ లేదా రిటైర్మెంట్ సర్టిఫికెట్ తప్పనిసరిగా తీసుకెళ్లాల్సి ఉంటుంది. దీనితోపాటు అప్లై చేసుకునేందుకు ఆధార్, పాన్ కార్డ్, ఎస్‌బీఐ బ్యాంక్ పాస్‌బుక్, ఓటరు ఐడీ, కుల ధృవీకరణ పత్రం, మూడు పాస్‌పోర్ట్ సైజు ఫొటోలు అవసరం ఉంటుంది. వీటిలో డ్రైవర్ పోస్టులకు అప్లై చేయాలనుకునేవారు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ తదితర పత్రాల ఒరిజినల్, జిరాక్స్ కాపీలను తీసుకువెళ్లాల్సి ఉంటుంది. అక్కడే అప్లై చేసుకోవాలి : దీనికోసం అప్లై చేసుకునేందుకు ఆన్?లైన్? విధానం అందుబాటులో లేదు. వీటిలో ఆఫ్‌లైన్‌లోనే దరఖాస్తు చేసుకోవాలి. దీనికోసం అర్హులైన వారు హైదరాబాద్, పెట్లబుర్జ్‌లోని సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్‌లో ఉన్న ఎస్?పీవో కార్యాలయాన్ని సందర్శించాల్సి ఉంటుంది. దరఖాస్తుదారులు స్వయంగా హాజరై అప్లై చేసుకోవాల్సి ఉంటుంది. దరఖాస్తులు సమర్పించడానికి ఆగస్టు 25వ తేదీ చివరి రోజు. ఆరోజు సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తులను స్వీకరిస్తారు. దీనిని దృష్టిలో ఉంచుకుని అర్హులైన వారు వీలైనంత త్వరగా అప్లై చేసుకోవాలని అధికాలు విజ్ఞప్తి చేశారు.

## డెడ్ డ్రాప్ గంజాయి కేసులో వెలుగులోకి సంచలన విషయాలు



**హైదరాబాద్, ఆగస్టు 16 :** డెడ్ డ్రాప్ గంజాయి కేసులో వెలుగులోకి సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. పోలీసులకు ఇన్‌ఫార్మర్లుగా ఉంటూ బొల్లా కిరణ్ బ్రదర్స్ గంజాయి దందాకు తెరదీసినట్లు ఈగల్ అధికారులు గుర్తించారు. క్యాటరింగ్ బాయ్స్‌ను సరఫరా చేసే ముసుగులో బొల్లా బ్రదర్స్ గంజాయి దందా చేస్తున్నట్లు పోలీసుల విచారణలో తేలింది. ముగ్గురు బొల్లా బ్రదర్స్ చోరీల కేసులో సమాచారం ఇవ్వడంతో నిందితులను అరెస్ట్ చేశారు. ఇలా పోలీసులతో దోస్తీ పెంచుకొని గంజాయి దందాకు బొల్లా బ్రదర్స్ ప్లాన్ చేసినట్లు సమాచారం. ఈగల్ ఫోర్స్ బొల్లా బ్రదర్స్ ఇంటిపై దాడులు చేసిన సమయంలో కానిస్టేబుల్స్ ఇంట్లోనే కల్లు పార్టీలో ఉన్నట్లు గుర్తించారు. కానిస్టేబుల్స్‌ను మందలించి అక్కడ నుంచి ఈగల్ టీమ్ అధికారులు పంపించారు.

## 'మోదీ హింసాత్మక పాలనకు ఎదురు నిలిచిన యువత'



**న్యూ ఢిల్లీ :** నీట్ పేపర్ లీక్ సహా వివిధ పరీక్షల అక్రమాలపై ఆందోళనలకు దిగిన విద్యార్థులపై కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ప్రశంసలు కురిపించారు. ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేస్తూ, అధికారాన్ని ప్రశ్నిస్తూ నిలబడిన భారత యువత ధైర్యం, పట్టుదలను కొనియాడారు. ముఖ్యంగా ఆందోళనల్లో పాల్గొన్న విద్యార్థినులు ఎదుర్కొన్న వేధింపులు, దూషణలు, హింసను ప్రస్తావిస్తూ వారికి తన మద్దతు ప్రకటించారు. విద్యార్థులతో ఇటీవల నిర్వహించిన సమావేశానికి సంబంధించిన వీడియోను రాహుల్ గాంధీ ఆదివారం సామాజిక మాధ్యమాల్లో పంచుకున్నారు. 'జవాబుదారీతనం కోసం పోరాడుతూ, మోద హింసాత్మక పాలనకు ఎదురు నిలిచిన భారత యువత ధైర్యం, స్థైర్యం ప్రశంసనీయం. శాంతి, ప్రేమ, హాస్యాన్ని ఆయుధాలుగా చేసుకుని యువత తమ గళాన్ని వినిపించింది. అధికారాన్ని ప్రశ్నించడం, తమ హక్కుల కోసం నిలబడటం ప్రజాస్వామ్యంలో కీలకం. బీజేపీ కార్యకర్తల నుంచి దురుసు ప్రవర్తన, మాటల దాడులు, హింసను ఎదుర్కొన్నప్పటికీ విద్యార్థినులు వెనక్కి తగ్గలేదు. కొంతమందిని ప్రధాని మోదీకి క్షమాపణ చెప్పే పరిస్థితికి కూడా నెట్టారు. ఇలాంటి పరిస్థితులను ఎదుర్కొన్న ప్రతి ఒక్క యువతిపై తనకు గర్వంగా ఉంది. ఇక వారి గొంతులను ఎవరూ అణచలేరు. విద్యార్థులు తమ సమస్యలను బహిరంగంగా చెప్పుకునే అవకాశం కల్పించాల్సిన అవసరం ఉంది' అని రాహుల్ గాంధీ అన్నారు.

## విశాఖ విమానాశ్రయం నుంచి విమానాలు నిలిపివేత




**విశాఖ:** ప్రతి ప్రాంతానికి ఒక చరిత్ర ఉంటుంది. అంతేకాకుండా, దానితో ముడిపడి ఉన్న ప్రత్యేక అనుభవాలు, అనుభూతులు ఉంటాయి. ఒక ప్రదేశం ఇకపై అక్కడ ఉండదని హఠాత్తుగా తెలిస్తే. తలచుకుంటూనే మనసంతా ఏదోలా ఉంది కదూ. ఇదంతా విశాఖ విమానాశ్రయం గురించే. ఎందుకంటే దీనికి 80 సంవత్సరాల చరిత్ర ఉంది. నేటి అర్ధరాత్రి నుంచి విశాఖ ఎయిర్‌పోర్ట్ సేవలు సమాప్తం కానున్నాయి. దీంతో ఈ విషయాన్ని కొందరు నగరవాసులు జీర్ణించుకోలేకపోతున్నారు. అంతలా వారికి దానితో పెనవేసుకుపోయింది. 1941లో రెండో ప్రపంచ యుద్ధ సమయంలో విశాఖ ఎయిర్ పోర్ట్‌కి పునాది పడింది. రాయల్ ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ అవసరాల కోసం బ్రిటిష్ పాలకులు ఈ ఎయిర్ ఫీల్డ్ నిర్మించారు. 'వింటేజ్ ఆర్కిటెక్' ముప్పిడి కుటుంబానికి రన్ వే నిర్మాణ బాధ్యతలు అప్పగించారు. 45 రోజుల్లో పూర్తి చేయాలని లక్ష్యం నిర్దేశించారు. ఎత్తైన గుట్టలతో నిండిన ప్రాంతాన్ని వేగంగా చదును చేసి అనుకున్న సమయానికంటే ముందే రన్‌వే నిర్మించి ఇచ్చారు. తొలి పౌర విమాన రాకపోకలు (సివిల్ ఆపరేషన్స్) 1954లో ప్రారంభం కాగా నాడు రాకపోకలకు చాలా తక్కువగా అనుమతులిచ్చారు. పూర్తిస్థాయి వాణిజ్య విమాన సర్వీసులు 1981లో మొదలయ్యాయి. అప్పటి నుంచి పూర్తి సివిల్ ఎయిర్‌పోర్టుగా ఆపరేషన్స్ ప్రారంభమయ్యాయి. వ్యూహాత్మక భద్రతా కారణాలతో 1986లో భారత నావికాదళం చేతిలోకి ఈ ఎయిర్‌పోర్ట్ వెళ్లింది. 1991లో దీనికి 'ఐఎన్ఎస్ డేగ' అని నామకరణం చేశారు. అప్పటి నుంచి నేవీ నియంత్రణలో ఉంటూ పౌర విమాన సర్వీసులు

## రామప్ప దేవాలయంతో సమానంగా సమ్మక్క- సారలమ్మ దేవాలయాన్ని అభివృద్ధి చేస్తున్నాం

- మేడారం వనదేవతల సమక్షంలలో చేయూత పింఛన్లకు శ్రీకారం చుట్టిన సీఎం రేవంత్ రెడ్డి
- పలువురు మహిళలకు కొత్త పింఛన్ మంజూరు పత్రాలు అందజేసిన సీఎం
- హ్యామ్ రోడ్ల పైలాన్‌ను ఆవిష్కరించిన రేవంత్

**హైదరాబాద్:** వనదేవతలను బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందన్న సీఎం రేవంత్ రెడ్డి, రామప్ప దేవాలయంతో సమానంగా సమ్మక్క- సారలమ్మ దేవాలయాన్ని అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. చదువు ఒక్కటే ఉద్యోగాన్ని ఇవ్వదని, స్కిల్స్ కూడా నేర్చుకోవాలని, ఇంటర్ తర్వాత విద్యార్థులు స్కిల్స్ నేర్చుకోవాలని సూచించారు. నైపుణ్యం ఉన్నవారికి జర్మని, జపాన్, కొరియాలో మంచి అవకాశాలు ఉన్నాయని, విద్యార్థులకు జర్మని, జపాన్, కొరియన్ భాషలు నేర్పిస్తామని తెలిపారు. సమీకృత కలెక్టరేట్ ప్రారంభం : ఉమ్మడి వరంగల్ జిల్లా పర్యటన భాగంగా ములుగు జిల్లాలో నూతనంగా నిర్మించిన సమీకృత కలెక్టరేట్‌ను ముఖ్యమంత్రి ప్రారంభించారు. కలెక్టరేట్ ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని సైతం ఆవిష్కరించిన సీఎం నూతన కలెక్టరేట్ భవన సముదాయాన్ని మంత్రులతో కలిసి పరిశీలించారు. సీఎం సమక్షంలో కలెక్టర్ హేమంత్ బోర్ఖడే కొత్త కలెక్టరేట్‌లో బాధ్యతలు స్వీకరించారు. కలెక్టర్ హేమంత్‌ను ఆయన సీట్లో కూర్చోబెట్టిన ముఖ్యమంత్రి అభినందనలు తెలిపారు. వనదేవతలను దర్శించుకున్న రేవంత్ రెడ్డి : అంతకు ముందు ములుగు జిల్లా మేడారం సమ్మక్క సారలమ్మలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దర్శించుకున్నారు. పూజారులు గిరిజన సంస్కృతి, సంప్రదాయాల నడుమ డోలు వాయిద్యాలతో ఆలయ ప్రాంగణంలోకి ముఖ్యమంత్రిని ఆహ్వానించారు. వనదేవతలకు నిలువెత్తు బంగారం, చీర,



సారె, పసుపు, కుంకుమలను సీఎం రేవంత్ సమర్పించారు. అనంతరం మొక్కులు చెల్లించుకున్నారు. గద్దెల వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. వన దేవతల సమక్షంలో సీఎం, మంత్రులకు సీతక్క రాఖీలు కట్టారు.

## ఖాళీగా ఉన్న ప్రతి ప్రభుత్వ ఉద్యోగాన్ని భర్తీ చేస్తాం




**హైదరాబాద్:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడు మూడు జిల్లాల్లో పర్యటించనున్నారు. కామారెడ్డిలో ఓ వివాహ కార్యక్రమానికి హాజరైన తర్వాత ములుగు, హనుమకొండ జిల్లాల్లో పర్యటించనున్నారు. కామారెడ్డి జిల్లా జుక్కల్ నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో మేడారం చేరుకొని వనదేవతలని దర్శించుకోనున్నారు. ఆలయ గద్దెల పునర్నిర్మాణ పనులను పర్యవేక్షించనున్నారు. రూ. 151 కోట్లతో చేపట్టిన పనుల పురోగతిపై ఆరాతీయనున్నారు. అనంతరం ములుగు జిల్లా కేంద్రానికి చేరుకుని వేల కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నారు. హనుమకొండలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన అనంతరం బహిరంగ సభలో పాల్గొంటారు.'అన్ని ప్రభుత్వ శాఖల్లో విడతలవారీగా ఉద్యోగ ఖాళీలు భర్తీ చేస్తాం. విడతలవారీగా ప్రభుత్వ ఉద్యోగాలు చేపట్టే బాధ్యత నాది. మాయ మాటలు నమ్మి యువత మోసపోవద్దు. పోటీ పరీక్షలకు సన్నద్ధమై భవిష్యత్తును తీర్చిదిద్దుకోండి. ఇప్పటికే 70 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం. కానిస్టేబుల్ పోస్టులకు విడతల వారీగా నోటిఫికేషన్లు ఇస్తాం. ఖాళీగా ఉన్న ప్రతి ప్రభుత్వ ఉద్యోగాన్ని భర్తీ చేస్తాం' – రేవంత్‌రెడ్డి, ముఖ్యమంత్రి'ఇవాళ పదేపదే బావ బావమరిది శాసనసభ సమావేశాలు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. సెప్టెంబరు లో శాసనసభ సమావేశాలు పెడుతున్నాం బావా బావమరిది రావాలి. బావా బావమరిది, మామను కూడా తీసుకురావాలి. సీఎంగా, కేంద్రమంత్రిగా చేసిన కేసీఆర్ అనుభవం, సలహాలు మాకు కావాలి.

## 'వందేమాతరం గేయాన్ని కాంగ్రెస్ అవమానించింది



**న్యూ ఢిల్లీ :** జాతీయ గేయం వందేమాతరంను కాంగ్రెస్ పార్టీ అవమానించిందని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఆరోపించారు. ఈ గేయాన్ని రచించిన బంకిం చంద్ర చటోపాధ్యాయతోపాటు దేశ ప్రజలకు ఆ పార్టీ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. రాజస్థాన్ చిత్తోర్‌గఢ్‌లో జరిగిన ఓ సభలో పాల్గొన్న అమిత్ షా, శనివారం కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయంలో జరిగిన పంద్రాగస్టు వేడుకల్లో వందేమాతరం గేయాన్ని మధ్యలోనే ఆపేయాలని సోనియా కోరినట్లు ఆరోపించారు. ఆ దృశ్యాలను దేశమంతా టీవీల్లో చూసిందన్నారు. వందేమాతరాన్ని పాడినందుకు స్వాతంత్ర్య సమరయోధులు తూటాలు, లాఠీ దెబ్బలను తిన్నారని, జైలు పాలయ్యారని అమిత్ షా గుర్తు చేశారు. ఓటుబ్యాంకు రాజకీయాల కోసమే హస్తం పార్టీ వందేమాతరం గేయాన్ని మరిచిపోయిందని విమర్శించారు. స్వాతంత్ర్యం వచ్చి 80 ఏళ్లు గడిచిన తర్వాత ఎర్రకోటతో పాటు జెండా ఆవిష్కరణ జరిగిన అన్ని చోట్లా వందేమాతరం ఆలపించారని తెలిపారు. "సోనియా జీ, 140 కోట్ల మంది ప్రజలు మిమ్మల్ని గమనిస్తున్నారు. మీరు చేసిన ఈ పాపాన్ని దేశ ప్రజలు ఎప్పటికీ క్షమించరు. 'వందేమాతరం' గేయాన్ని అసంపూర్ణంగా వదిలేయాలని ఎవరైనా ఎలా ఆలోచించగలరు? కాంగ్రెస్ పార్టీ దీనికి సిగ్గుపడాలి" అని అన్నారు.

## ఆటోడ్రైవర్లకు తెలంగాణ సర్కార్ గుడ్ న్యూస్ .. రూ.1.5 లక్షల ఆర్థిక సాయం



**హైదరాబాద్, ఆగస్టు 16 :** తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. పెట్రోల్, డీజిల్ ఆటోలను ఈవీలుగా మార్చేందుకు.. తెలంగాణలో ఆటో రిక్షా ఎలక్ట్రిక్ మార్పిడి పథకాన్ని అమలు చేయనుంది. ప్రభుత్వ నిర్ణయంతోప్రాంతంలో 18,766 ఆటోలకు ప్రయోజనం లగనుంది. రెట్రోఫిట్‌మెంట్ లేదా కొత్త ఈవీ ఆటోల కొనుగోలుకు రూ. 1.5 లక్షల సాయం అందజేయనుంది. ఆటో రిక్షాలను ఈవీలుగా మార్చి ఈ పథకానికి రూ. 200 కోట్ల బడ్జెట్‌ను ప్రభుత్వం కేటాయించనుంది. హైదరాబాద్‌లో కాలుష్య నియంత్రణతోపాటు.. ఆటో డ్రైవర్ల తగ్గింపు లక్ష్యంగా ఈ పథకాన్నితెంగాణ సర్కార్ అమలు చేయనుంది.

సోమవారం, ఆగస్టు 17, 2026
TGTEL/26/A4985
ఆదాబ్ సైబరాబాద్
ADAAB CYBERABAD



## పారిశుద్ధ్య కార్మికులకు గొడుగుల పంపిణీ



**ఆదాబ్ సైబరాబాద్, జవహర్‌నగర్:** వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని వానలో, ఎండలో విధులు నిర్వహిస్తున్న మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు బీజేవైఎం అధ్యక్షులు శశాంక్ సింగ్ (రాహుల్) ఆధ్వర్యంలో గొడుగులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బీజేపీ అధ్యక్షులు కళికోట కమలాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శశాంక్ సింగ్ మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను ప్రభుత్వాలు పరిష్కరించాలని కోరారు. జీతాల పెంపు, ఉద్యోగాల పర్మినెంట్, గ్లౌజులు, బూట్లు, రైన్‌కోట్లు, మాస్కులు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, పెన్షన్ వంటి సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రజలు ఎక్కడపడితే అక్కడ చెత్త వేయకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం నాయకులు తులసీరామ్, అమర్ దేవత రాజ్, రవి ముదిరాజ్, కాశంపుర అనిల్,
అరుణ్ కుమార్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## జమ్మిగడ్డలో 220వ వారం జ్ఞానమాల కార్యక్రమం



**ఆదాబ్ సైబరాబాద్, కాప్రా:** జమ్మిగడ్డ బీజేఆర్ కాలనీలో జ్ఞానమాల టీం ఆధ్వర్యంలో 220వ వారం జ్ఞానమాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా జ్యోతిరావు పూలే, డా. బి.ఆర్. అంబేద్కర్, బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. ఈ కార్యక్రమ నిర్వాహకులు తాదూరి గగన్ కుమార్ మాట్లాడుతూ మహనీయుల ఆశ యాలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జ్ఞానమాల టీం సభ్యు లు ఎస్.ఎ. రహీం, నర్సింహాచారి, రవి నాయక్, అనిల్ కుమార్, వెంకటయ్య, నగేష్ పాల్గొన్నారు.

# బీసీల 'సర్జికల్ స్ట్రైక్-59'

- 59 నియోజకవర్గాల్లో పోటీకి టీఆర్పీ సిద్ధం
- రేషన్ కార్డులు కాదు విద్య వైద్యం రాజ్యాధికారం కావాలి
- 2028లో బీసీ ప్రభుత్వం ఏర్పాటు లక్ష్యం: తీన్మార్ మల్లన్న

**ఆదాబ్ సైబరాబాద్, హైదరాబాద్:** తెలంగాణలో బీసీలకు జనాభా నిష్పత్తికి అనుగుణంగా రాజకీయ ప్రాతినిధ్యం, నాణ్యమైన విద్య, ఉద్యోగాలు, ఆర్థిక అవకాశాలు కల్పించడమే తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టీఆర్పీ) లక్ష్యమని పార్టీ అధినేత, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అన్నారు. 2028 అసెంబ్లీ ఎన్నికల్లో బీసీ ప్రభుత్వం ఏర్పాటు దిశగా 'సర్జికల్ స్ట్రైక్-59' కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ప్రకటించారు. బీసీల ఆత్మగౌరవాన్ని కేవలం సంక్షేమ పథకాలు, రేషన్ కార్డులకే పరిమితం చేయడం సరికాదని మల్లన్న విమర్శించారు. రేషన్ కార్డు కంటే నాణ్యమైన విద్య, ఉన్నత ఉద్యోగాలు, ఆర్థికాభివృద్ధి, రాజకీయ అధికారం బీసీలకు అవసరమని అన్నారు. పేద కుటుంబాల పిల్లలకు నాణ్యమైన విద్య అందించి వారి జీవితాలను మార్చే అవకాశాలు కల్పించడమే నిజమైన ఆత్మగౌరవమని పేర్కొన్నారు.

**- రూ.9 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు**

రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు సుమారు రూ.9 వేల కోట్లకు చేరాయని మల్లన్న ఆరోపించారు. బకాయిల కారణంగా పేద, మధ్యతరగతి విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమయ్యే పరిస్థితి ఏర్పడుతోందని అన్నారు. ప్రభుత్వం వెంటనే పెండింగ్ బకాయిలను చెల్లించి విద్యార్థులకు భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు.

**- ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి**

ప్రభుత్వ పాఠశాలల మూసివేతతో పేద కుటుంబాల పిల్లలకు



నాణ్యమైన విద్య దూరమవుతోందని మల్లన్న అన్నారు. ప్రస్తుత ప్రభుత్వ హయాంలో 1,441 ప్రభుత్వ పాఠశాలలు మూసివేశారని ఆయన ఆరోపించారు. టీఆర్పీ అధికారంలోకి వస్తే ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు, ఉపాధ్యాయులు, డిజిటల్ విద్య తదితర అంశాలకు ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు.

**- జాబ్ క్యాలెండర్ ఎక్కడ?**

యువతకు ఉద్యోగాలు కల్పిస్తామని ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయడంలో విఫలమైందని మల్లన్న విమర్శించారు. జాబ్ క్యాలెండర్‌పై ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని డిమాండ్ చేశారు. చదువుకున్న యువతకు ఉద్యోగాలు కల్పిం చకుండా రేషన్ కార్డులు ఇచ్చినా వారి భవిష్యత్తు మారదని అన్నారు.

**- 59 నియోజకవర్గాల్లో ప్రత్యేక వ్యూహం**

రాష్ట్రంలోని 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 59 నియోజకవర్గాలను గుర్తించి బీసీ నాయకత్వాన్ని బలోపేతం చేయడమే 'సర్జికల్ స్ట్రైక్-59' లక్ష్యమని మల్లన్న తెలిపారు. నియోజకవర్గాల వారీగా సామాజిక వర్గాల ఓటర్ల బలం, రాజకీయ పరిస్థితులు, గత ఎన్నికల ఫలితాలు, స్థానిక నాయకత్వంపై డేటా విశ్లేషణ చేపట్టి వ్యూహాలను రూపొందిస్తున్నామని చెప్పారు.
మల్కాజిగిరి, మేడ్చల్, ఉప్పల్, ఇబ్రహీంపట్నం నియోజకవర్గాల్లో బీసీ ఓటర్ల సంఖ్య గణనీయంగా ఉన్నప్పటికీ రాజకీయ ప్రాతినిధ్యం ఆశించిన స్థాయిలో లేదని మల్లన్న పేర్కొన్నారు. బీసీలు తమ ఓటు బలాన్ని రాజకీయ అధికారంగా మార్చుకోవాల్సిన సమయం వచ్చిందన్నారు. మేడ్చల్ నియోజకవర్గంలో గత ఎన్నికల సందర్భంగా బీసీ అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్‌కు అన్యాయం జరిగిందని మల్లన్న ఆరోపించారు. ఉప్పల్, ఇబ్రహీంపట్నం నియోజకవర్గాల్లోనూ బీసీల రాజకీయ ప్రాతినిధ్యం కోసం పోరాటం కొనసాగిస్తామని తెలిపారు.

**- 'ఓటు మనదే.. అధికారం కూడా మనదే'**

ఎన్నికల సమయంలో బీసీల ఓట్లను మాత్రమే ఉపయోగించుకునే రాజకీయాలకు ముగింపు పలకాలని మల్లన్న పిలుపునిచ్చారు. ఎవరు పోటీ చేయాలి, ఎవరు గెలవాలి, ఎవరు పాలించాలి అనే నిర్ణయాల్లోనూ బీసీలు కీలక పాత్ర పోషించాలన్నారు.

బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, మైనారిటీలకు రాజకీయంగా సముచిత ప్రాతినిధ్యం కల్పించడంతో పాటు విద్య, ఉద్యోగాలు, ఆర్థికాభివృద్ధి, రాజకీయ అధికారంలో అవకాశాలు కల్పించడమే టీఆర్పీ లక్ష్యమని చెప్పారు.

**- 2028లో బీసీ ప్రభుత్వం లక్ష్యం**

'సర్జికల్ స్ట్రైక్-59' ద్వారా నియోజకవర్గాల వారీగా బీసీ నాయకత్వాన్ని తయారు చేసి, 2028 అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలో బీసీ ప్రభుత్వం ఏర్పాటు చేయడమే తమ అంతిమ లక్ష్యమని తీన్మార్ మల్లన్న ప్రకటించారు. బీసీల రాజ్యాధికారం సాధించే వరకు తమ పోరాటం
కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు.

# గూడెందొడ్డి రిజర్వాయర్ సామర్థ్యం 15 టీఎంసీలకు పెంపు

- జోగులాంబ గద్వాల జిల్లా సమగ్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం: ఏపీ జితేందర్ రెడ్డి
- అభివృద్ధి, సంక్షేమమే ప్రధానంగా సుపరిపాలన..
- తెలంగాణ రైజింగ్--2047 లక్ష్యంతో ముందుకు



**ఆదాబ్ సైబరాబాద్, గద్వాల :** అభివృద్ధి, సంక్షేమాన్ని రెండు కళ్లుగా భావిస్తూ సుపరిపాలన అందిస్తున్నామని, జోగులాంబ గద్వాల జిల్లా సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని న్యూఢిల్లీలో తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి, ప్రభుత్వ సలహాదారు (క్రీడా వ్యవహారాలు) ఏపీ జితేందర్ రెడ్డి అన్నారు. తెలంగాణ రైజింగ్--2047 లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం గద్వాల పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన వేడుకల్లో ఏపీ జితేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. గద్వాల, అలంపూర్ ఎమ్మెల్యేలు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, విజయుడు, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, ఎస్పీ శ్రీనివాసరావు తదితరులతో కలిసి దేశ నాయకుల చిత్రపటాలకు నివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్ర గీతంతో పాటు వందేమాతరం, జాతీయ గీతాలను ఆలపించారు. అనంతరం ప్రత్యేకంగా అలంకరించిన ఓపెన్‌టాప్ జీపులో కలెక్టర్, ఎస్పీతో కలిసి పరేడ్‌ను పరిశీలిస్తూ ప్రజలకు అభివాదం చేశారు. పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు.

**- 99 రోజుల కార్యాచరణతో ప్రజలకు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజుల కార్యాచరణను చేపట్టామని జితేందర్ రెడ్డి తెలిపారు. మార్చి 6 నుంచి జూన్ 12 వరకు జిల్లాలో పరిశుభ్రత, ఆరోగ్యం, రహదారి భద్రత, సంక్షేమ పథకాల అమలు, పిల్లల భద్రత, నో డ్రగ్స్ ప్రచారం, రైతు సంక్షేమం, విద్య, ఉపాధి, యువత, క్రీడలు, మహిళా శిశు సంక్షేమం, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలపై కార్యక్రమాలు నిర్వహించినట్లు చెప్పారు.
గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో సమావేశాలు నిర్వహించి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు వివరించామని తెలిపారు.

**- ఆరు గ్యారంటీల అమలుకు ప్రాధాన్యం**

ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ పథకం ద్వారా జిల్లాలో ఇప్పటివరకు 3 కోట్ల 21 లక్షల 76 వేల మంది మహిళలు ప్రయోజనం పొందారని చెప్పారు. దీని ద్వారా మహిళలకు రూ.123.78 కోట్ల మేర లబ్ధి చేకూరిందన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద వైద్య పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచి అమలు చేస్తున్నామని తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు 16,686 మందికి వైద్య సేవలు అందించగా, ఇందుకోసం రూ.47.97 కోట్లు ఖర్చు చేసినట్లు వివరించారు.

**- 58,113 మంది రైతులకు రూ.513.99 కోట్ల రుణమాఫీ**

రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఎనిమిది నెలల్లోనే జిల్లాలో 58,113 మంది రైతులకు రూ.513.99 కోట్ల పంట రుణమాఫీ చేసి రుణ విముక్తులను చేసినట్లు జితేందర్ రెడ్డి తెలిపారు. రైతు భరోసా పథకం కింద ఎకరానికి రూ.12 వేల పెట్టుబడి సాయం అందిస్తున్నామని చెప్పారు. 2026--27 వానాకాలం సీజన్‌లో జిల్లాలో 1,72,417 మంది రైతుల ఖాతాల్లో రూ.263 కోట్లు నేరుగా జమ చేసినట్లు తెలిపారు.
రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తున్నామని, ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తున్నామని చెప్పారు. యాసంగి సీజన్‌లో 75 వరి కొనుగోలు కేంద్రాల ద్వారా 7,091 మంది రైతుల నుంచి 50,725 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి రూ.121.18 కోట్లు చెల్లించినట్లు తెలిపారు.
వ్యవసాయ శాఖ కార్యక్రమాలు, పథకాల అమలులో జోగులాంబ గద్వాల జిల్లా రాష్ట్రంలో ఐదో స్థానంలో నిలిచిందని పేర్కొన్నారు.

**- సంక్షేమ పథకాల అమలులో ముందంజ**

జిల్లాలో 1,90,671 రేషన్ కార్డుదారులకు చెందిన 6,76,293 మందికి మూడు నెలలకు సరిపడా 12,721 మెట్రిక్ టన్నుల సన్న బియ్యాన్ని 337 రేషన్ దుకాణాల ద్వారా పంపిణీ చేసినట్లు తెలిపారు. ఆగస్టు 15 నుంచి కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభిస్తామని చెప్పారు.
ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద జిల్లాలో 6,795 ఇళ్లకు మంజూరు ఇవ్వగా, ఇప్పటివరకు 649 ఇళ్లు పూర్తయ్యాయని తెలిపారు. వీటిలో 388 ఇళ్లలో లబ్ధిదారులు గృహప్రవేశం చేశారని, మరో 5,420 ఇళ్లు వివిధ నిర్మాణ దశల్లో ఉన్నాయని వివరించారు. రూ.500కే వంట గ్యాస్ పథకం ద్వారా జిల్లాలో 95,752 మందికి లబ్ధి చేకూరిందని, ఇందుకోసం ప్రభుత్వం రూ.19.37 కోట్ల సబ్సిడీ అందించిందన్నారు. గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సదుపాయం కింద 88,190 కుటుంబాలకు చెందిన 21,23,838 జీరో బిల్లులకు రూ.57.09 కోట్ల సబ్సిడీ అందించినట్లు తెలిపారు. చేయూత పెన్షన్ పథకం కింద 66,548 మంది లబ్ధిదారులకు ప్రతి నెల రూ.16.23 కోట్ల విలువైన పెన్షన్లు అందిస్తున్నామని చెప్పారు. కొత్త పెన్షన్ల దరఖాస్తులను ఆగస్టు 31 వరకు అన్ని మండలాలు, మున్సిపల్ కార్యాలయాల్లో స్వీకరిస్తున్నట్లు తెలిపారు.







**- మహిళా సంఘాలకు రూ.66 కోట్ల రుణాలు**

జిల్లాలో 311 గ్రామ సంఘాల పరిధిలో 7,971 స్వయం సహాయక సంఘాల్లో 85,097 మంది మహిళలు సభ్యులుగా ఉన్నారని జితేందర్ రెడ్డి తెలిపారు. 2026--27లో 7,222 సంఘాలకు రూ.212.65 కోట్ల బ్యాంకు రుణ లింకేజీ లక్ష్యంగా పెట్టుకోగా, ఇప్పటివరకు 593 సంఘాలకు రూ.66.03 కోట్ల రుణాలు మంజూరయ్యాయని చెప్పారు.
జాతీయ కుటుంబ ప్రయోజన పథకం అమలులో జోగులాంబ గద్వాల జిల్లా రాష్ట్రంలో మొదటి స్థానంలో ఉందన్నారు. ఇప్పటివరకు 552 మంది లబ్ధిదారులకు రూ.1.10 కోట్ల ఆర్థిక సహాయం అందించామని, మరో 175 మంది లబ్ధిదారులకు రూ.35 లక్షల సహాయం పరిశీలన అనంతరం అందిస్తామని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా తొలి విడతలో రూ.4.68 కోట్లతో జిల్లాకు 13 బస్సులను కొనుగోలు చేసి అందించినట్లు వివరించారు.

**- గూడెందొడ్డి రిజర్వాయర్ సామర్థ్యం 15 టీఎంసీలకు**

జిల్లా సాగునీటి అభివృద్ధిలో కీలక నిర్ణయాలు తీసుకున్నామని జితేందర్ రెడ్డి తెలిపారు. నెట్టెంపాడు ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మించిన గూడెందొడ్డి రిజర్వాయర్ సామర్థ్యాన్ని 1.19 టీఎంసీల నుంచి 15 టీఎంసీలకు పెంచేందుకు ఈ నెల 14న జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ఆమోదం లభించిందన్నారు. అలాగే గట్టు ఎత్తిపోతల ప్రాజెక్టు సామర్థ్యాన్ని 1.3 టీఎంసీల నుంచి 3 టీఎంసీలకు పెంచుతూ రూ.1,781 కోట్లతో ప్రాజెక్టును రీ-డిజైన్ చేయాలని క్యాబినెట్ నిర్ణయించినట్లు తెలిపారు. మల్లమ్మకుంట రిజర్వాయర్ పనులను వేగవంతం చేసి పూర్తి ఆయకట్టుకు సాగునీరు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.

**- విద్యుత్, రహదారులు, వైద్య రంగాల్లో భారీగా అభివృద్ధి**

జిల్లాలో రూ.376.25 కోట్లతో నిర్మించిన వివిధ విద్యుత్ సబ్‌స్టేషన్లను ప్రారంభించడంతో పాటు రైతులకు మంజూరైన ట్రాన్స్‌ఫార్మర్లను అందజేసినట్లు తెలిపారు. ఎర్రవల్లి మండల కేంద్రంలో రూ.155 కోట్లతో, గట్టు మండలం రాయపురం వద్ద రూ.48 కోట్లతో సబ్‌స్టేషన్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసినట్లు చెప్పారు. జిల్లా వ్యాప్తంగా హామ్ రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం రూ.339.39 కోట్లు మంజూరు చేసిందన్నారు. గద్వాల మెడికల్ కాలేజీ అకాడమిక్ బ్లాక్, వసతిగృహాల నిర్మాణానికి రూ.128 కోట్లు మంజూరు కాగా పనులు ప్రారంభమయ్యాయని తెలిపారు.
నర్సింగ్ కళాశాల భవనాల నిర్మాణానికి రూ.34.20 కోట్లు, క్రిటికల్ కేర్ యూనిట్ నిర్మాణానికి రూ.23.75 కోట్లు ఖర్చు చేసినట్లు చెప్పారు. త్వరలోనే వీటిని ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఆర్డీఓ కార్యాలయం, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు, తహసీల్దార్ కార్యాలయాల నిర్మాణానికి కూడా ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందన్నారు.

**- విద్య, అక్షరాస్యతకు ప్రాధాన్యం**

జిల్లాలో ప్రభుత్వ విద్యా సంస్థలను బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని జితేందర్ రెడ్డి తెలిపారు. పాఠశాలలు ప్రారంభానికి ముందే ప్రధానోపాధ్యాయులకు ఎర్రవల్లిలో 'జ్ఞానదీప్తి' కార్యక్రమం ద్వారా శిక్షణ ఇచ్చినట్లు చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో అదనంగా 120 మంది విద్యా వాలంటీర్లను నియమించామని, జిల్లాకు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్‌తో పాటు రెండు నియోజకవర్గాల్లో తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ మంజూరయ్యాయని తెలిపారు.

**- ఓటరు ఎనుమరేషన్‌లో 87.31 శాతం డిజిటలైజేషన్**

ఓటర్ల ప్రత్యేక సవరణ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో 87.31 శాతం ఓటర్ల ఎనుమరేషన్ డిజిటలైజేషన్ పూర్తయిందని తెలిపారు. ఉమ్మడి జిల్లాలో జోగులాంబ గద్వాల జిల్లా ఎస్ఐఆర్‌లో మొదటి స్థానంలో ఉందన్నారు. జనాభా గణన--2027లో భాగంగా ఇంటింటి గణనను కూడా జిల్లాలో విజయవంతంగా పూర్తి చేసినట్లు చెప్పారు.
ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రతి సోమవారం జిల్లా, రెవెన్యూ డివిజన్ స్థాయిలో ప్రజావాణి నిర్వహిస్తున్నామని, ప్రస్తుతం మండల స్థాయిలోనూ ఎంపీడీవోల ఆధ్వర్యంలో ప్రజావాణి నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

**- తెలంగాణ రైజింగ్--2047 లక్ష్యంతో ముందుకు**

నడిగడ్డ ప్రాంత సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని జితేందర్ రెడ్డి అన్నారు. సంక్షేమం, అభివృద్ధిని రెండు కళ్లుగా భావిస్తూ ప్రజారంజక పాలన అందిస్తున్నామని, తెలంగాణ రైజింగ్--2047 లక్ష్యంతో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపారు.

**- ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు**

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. విద్యార్థులను అతిథులు అభినందించి బహుమతులు అందజేశారు. ఉత్తమ సేవలు అందించిన వివిధ శాఖల అధికారులు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. జిల్లాలోని 617 మహిళా స్వయం సహాయక సంఘాలకు సంబంధించిన రూ.69 కోట్ల విలువైన చెక్కును సంఘాల ప్రతినిధులకు అందజేశారు. అనంతరం వివిధ శాఖలు ఏర్పాటు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల స్టాళ్లను అతిథులు పరిశీలించి నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో గద్వాల మున్సిపల్ చైర్‌పర్సన్ జయలక్ష్మి, తెలంగాణ రాష్ట్ర గొర్రెలు మరియు బర్రెల అభివృద్ధి సహకార సమాఖ్య చైర్‌పర్సన్ సరిత తిరుపతయ్య, అదనపు కలెక్టర్లు మధుమోహన్, నర్సింగరావు, ఆర్డీఓ శ్రీనివాసరావు, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

- మేడారం ఇంగ్లీష్ మీడియం ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు
- పిఎంసిశ్రీ సెల్ఫ్ డిఫెన్స్ ప్రోగ్రాం కరాటే విద్యార్థులకు నిర్ణయించపడింది



**ఆదాబ్ సైబరాబాద్,ములుగు:**ములుగు జిల్లాలోని తాడ్వాయి మండలం 80వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా ఇంగ్లీష్ మీడియం విద్యార్థినీలు కరాటే కటవిభాగం . కుమ్ముతి చేయించడం జరిగింది చంద హనుమంతరావు సీనియర్ కరాటే మాస్టర్ బ్లాక్ బెల్ట్ ఫిఫ్త్ డాన్ సూర్య చోటో ఖాన్ కరాటే దు అసోసియేషన్ నిర్వాణలో విద్యార్థులకు సెల్ఫ్ డిఫెన్స్ విద్యార్థులకు నేర్పించటం జరుగుతుంది ఈ స్వతంత్ర వేడుకల ప్రోగ్రాం కి విచ్చేసిన గ్రామ సర్పంచ్ భారతి పీరిల వెంకన్న ఉప సర్పంచ్ ప్ర జానాయకులు ప్రతినిధులు సమ్మక్క తల్లి పూజారులు యువతి యువకులు సంఘాలు హాజరు అయినారు మరియు స్కూలు యాజమాన్యం టీచర్స్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయురాలు వార్డెన్ పోలెబోయిన కవిత పీజీహెచ్ ఎం. సాయిబాబ విద్యార్థులని సెల్ఫ్ డిఫెన్స్ ఇప్పుడున్నటువంటి పరిస్థితులను గమనించి ప్రభుత్వం చేపట్టిన సెల్ఫ్ డిఫెన్స్ కరాటే శిక్షణ అమ్మాయిలకు ఇవ్వడం ఎంత గర్వకారణం ఈ సమాజంలో ఎప్పుడూ ఎక్కడ ఏమి జరుగుతుందో తెలవనటువంటి పరిస్థితులు జరుగుతున్నాయి ఎక్కడ పడితే అక్కడ గొడవలు మనం చూస్తున్నాము మర్డర్లు మానభంగాలు జరుగుతున్నాయి జరిగే అగైత్యాలు అరికట్టడానికి ఎంతగానో సమాజానికి చాలా కరాటే అవసరం దోహదపడుతుందని వివరించారు కరాటే ఎంతగానో ఉపయోగపడుతుందని విద్యార్థులకు సంబోధించారు ఇక్కడికి వచ్చేసిన ఊరట్టం ఆశ్రమ పాఠశాల కరాటే మాస్టర్ గొంది లక్ష్మణమూర్తి కురుసం రవి కరాటే మాస్టర్ అభినందించినారు

## చేవెళ్ల అంతారంలో వైభవంగా మైసమ్మ, రుక్కవ్వ విగ్రహప్రతిష్ఠాపన మహోత్సవం




**ఆదాబ్ సైబరాబాద్, చేవెళ్ల :** చేవెళ్ల మండలం అంతారం గ్రామ ంలో శ్రీ మైసమ్మ, రుక్కవ్వ విగ్రహ ప్రతిష్ఠాపన, బలిపీఠం ప్రతిష్ఠాపన మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా గ్రామ సర్పంచ్ జుట్టు రామస్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. మైసమ్మ ఆలయ కమిటీ, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఈ నెల 14 నుంచి 16వ తేదీ వరకు మూడు రోజులపాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలు కొనసాగాయి. ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం కలశ స్థాపన, మహాగణపతి పూజ తదితర కార్యక్రమాలు నిర్వహించగా.. శనివారం ప్రత్యేక పూజలు, హోమాలు, గ్రామో త్సవం నిర్వహించారు. అనంతరం ధార్మిక ప్రవచనాలు భక్తులను ఆకట్టుకున్నాయి. ఆదివారం ఉత్సవాల్లో భాగంగా మహిళలు పెద్ద సంఖ్యలో బోనాలతో గ్రామంలో ఊరేగింపుగా బయలుదేరి మైస మ్మ, రుక్కవ్వ అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకున్నారు. డప్పు చప్పుళ్లు, భక్తుల జయజయధ్వానాల నడుమ పోతు రాజుల విన్యా సాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. గ్రామంలోని వీధులు భక్తు లతో కిక్కిరిశాయి. భక్తులు అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. మూడు రోజులపాటు జరిగిన ఉత్సవాలతో అంతారం గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. అనంతరం సర్పంచ్ జుట్టు రామస్వామి పిలుపుమేరకు స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య విచ్చేసి గ్రామ నాయకులతో కలిసి పోతురాజుల మధ్య చిందులు వేశారు. అమ్మవారిని దర్శించుకున్నారు.వీరితోపాటు మండల నాయకులు బండారు ఆదిరెడ్డి దేవర వెంకటరెడ్డి, పడాల ప్రభాకర్, మద్దెల శ్రీనివాస్, టేకులపల్లి శ్రీనివాస్ గ్రామ ఉప సర్పంచ్ వెంకటేష్ బాబు, వార్డు సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మంత్రి సీతక్క ఇసుక మాఫియా.



**హైదరాబాద్ :**ఆవును చేనులో మేస్తే దూడ గట్టు మీద మేస్తదా అన్నట్టు ఓ వ్యవహారం ఉంది. మంత్రి సీతక్క ఇసుక మాఫియా నడుపుతుంటే ఆమె కొడుకు బెట్టింగ్ మాఫియా నడుపుతున్నాడని బీఆర్ఎస్ నేత వై సతీష్ రెడ్డి ఆరోపించారు.తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో సతీష్ రెడ్డి మాట్లాడుతూ.. ములుగు జిల్లా లో ఉన్న యువతను తప్పుదోవ పట్టిస్తూ అక్కడ యువతను ఆకర్షించే విధంగా క్రికెట్ మ్యాచ్‌ల పేరు మీద స్వయంగా మంత్రి సీతక్క కొడుకు సూర్య ములుగు ప్రీమియర్ లీగ్ పేరు మీద క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తుండు. ఇది యూట్యూబ్ లైవ్‌లో కూడా ఓ లింక్ వస్తుంది. మీరూ కూడా చూడండి. ఈ లైవ్‌లోనే సూర్య ఫొటో కూడా ఉంటుంది. హస్తం గుర్తు.. సూర్య ఫొటోతో ఒక క్రికెట్ మ్యాచ్ లైవ్ వస్తుంది. ఇదేదో మేం ములుగు ఇతర ప్రాంతాల్లో నుంచి యువతను ప్రోత్సహించడానికి వీళ్లేమైనా టోర్నమెంట్ పెట్టారేమో అనుకున్నం. ఇదె క్కడ జరుగుతుందంటే ఈ రోజు సీఎం రేవంత్ రెడ్డి ఎక్కడికైతే పోయి పైలాన్, కలెక్టరేట్ ఓపెనింగ్ చేస్తున్నారో.. అక్కడి 2-3 కిలో మీటర్ల దూరంలోనే ఉన్న పోలీస్ స్టేడియంలోనే జరుగుతుంది. ఆ పోలీస్ స్టేడియాన్నే లీజుకు తీసుకొని అదే స్టేడియంలో ఒక టోర్నమెంట్ పెట్టుకున్నారు. దాంట్లో 8 టీమ్‌లుంటాయి. పవిత్రమైన దేవుళ్ల మీద పేరు పెట్టుకొని వాళ్లు చేస్తున్న పనేందంటే బెట్టింగ్. ఆ టోర్నమెంట్‌ను ఓపెనింగ్ రోజు లాంచ్ చేసిందెవరంటే అక్కడున్న పోలీస్ అధికారి ములుగు ఎస్పీ.. పోలీస్ స్టేడియంలో పోలీస్ అధికారితోనే ఓపెన్ చేయించి.. ఓపెన్‌గా బెట్టింగ్‌కు పాల్పడుతున్నారని ఆరోపించారు.

## ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారంలో సమ్మక్క సారలమ్మను దర్శించుకున్న సీఎం రేవంత్ రెడ్డి



**ఆదాబ్ సైబరాబాద్,ములుగు:**ములుగు తాడ్వాయి మండలంలోని మేడారం సమ్మక్క సారలమ్మల వనదేవతలను ఆదివారం మధ్యాహ్నం రెండు గంటల 30 నిమిషాలకు దర్శించుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటించారు.మేడారం సమ్మక్క సారలమ్మకు మొక్కలు చెల్లించుకొని నిలువెత్తు బంగారం సమర్పించారు.మేడారం లో తులాభారం వేయగా 68 కిలోలు ఉన్నారు అనంతరం మేడారం వనదేవతలు సమ్మక్క సారలమ్మలను మంత్రి దర్శించుకున్నారు.మేడారం సన్నిధిలో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ ను ఆయన ప్రారంభించారు.అనంతరం పలువురు వితంతువులకు ,ఒంటరి మహిళకు పింఛన్లను అందించారు.ముఖ్య మంత్రి వెంట మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,సీతక్క, అడ్లూరీ లక్ష్మణ్,ఎంపీలు వేం నరేందర్ రెడ్డి,బలరాం నాయక్,కడియం కావ్య, విప్ రామ చంద్ర నాయక్,ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి,గండ్ర సత్యనారాయణ రావు,నాయిని రాజేందర్ రెడ్డి, కోరం కనకయ్య,,తెల్లం వెంకట్రావు,పాయం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ పాలనకు మీ పిల్లలే రిపోర్టు కార్డు ఇస్తున్నారు:



**హైదరాబాద్, ఆగస్టు 16 :** బీఆర్ఎస్, మాజీ మంత్రి కేటీఆర్‌పై కేంద్రమంత్రి బండి సంజయ్ షాకింగ్ కామెంట్స్ చేశారు. బీఆర్ఎస్ పదేళ్లు తెలంగాణను పాలించిందని... కానీ ఇప్పుడు అధికారం కోల్పోయిన తర్వాత, అకస్మాత్తుగా 'భారత్‌లో మంచి కాలేజీలు లేవు' అని చెప్పడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. కేసీఆర్ హయాంలో పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు ఏం చేశారు? అని ప్రశ్నించారు. మంచి పాఠశాలలు, కాలేజీలు ఎందుకు ఏర్పాటు చేయలేకపోయారు అని నిలదీశారు.విద్యార్థు లు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఎందుకొచ్చింది: బండి సంజయ్‌ఈ మేరకు బండి సంజయ్ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. కేసీఆర్ హయాంలో ఇంటర్మీడియట్ విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఎందుకు వచ్చింది? అని ప్రశ్నల వర్షం కురిపించారు. సరిపడా ఉపాధ్యాయులను ఎందుకు నియమించలేదు? అని నిలదీశారు. యూనివర్సిటీల్లో ఖాళీ పోస్టులు ఎందుకు పేరుకుపోయేలా చేశారు? అని అడిగారు. బీఆర్ఎస్ హయాంలో ఎన్ని పేపర్ లీక్‌లు జరిగాయి? అని ప్రశ్నించారు.మీ సొంత పిల్లలే ఇప్పుడు సమస్యలను ఎత్తిచూపుతున్నారు. .కాలేజీలకు నిధులు ఎందుకు ఇవ్వలేదు?, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను సకాలంలో ఎందుకు చెల్లించలేకపోయారు? అని బండి సంజయ్ ప్రశ్నించారు. 'అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్యమాల్లో పాల్గొన్న యూనివర్సిటీ విద్యార్థులకు కనీస గౌరవం అయినా ఇచ్చారా?. బీఆర్ఎస్ పాలనకు ఇప్పుడు కేసీఆర్ కుటుంబం నుంచే రిపోర్ట్ కార్డు వస్తోంది. మొదట ఆయన మనవడు పాఠశాలలు బాగోలేవని చెబుతున్నాడు. ఇప్పుడు ఆయన మనవరాలు కాలేజీలు కూడా బాగోలేవని చెబుతోంది. పదేళ్లు అధికారంలో ఉండి, మీరు పరిష్కరించలేకపోయిన సమస్యలను మీ సొంత పిల్లలే ఇప్పుడు ఎత్తిచూపుతున్నారు. మీ రాజకీయ ప్రత్యర్థుల పిల్లలు కాలేజీల్లో ఏం చేస్తున్నారో గమనించడం, మా ఫోన్లను ట్యాప్ చేయడంపై దృష్టి పెట్టడం బదులు, మీ సొంత పిల్లలు చెబుతున్న విషయాలను మీరు వినాల్సింది. ఇక మరో అద్భుతమైన మాట: భారత్ కంటే శ్రీలంక గొప్పదట!. లంకను చూసి భారత్ కంటే గొప్పదని చెప్పేది రావణాసురుడే. రామభక్తులు ఎప్పటికీ తమ మాతృభూమి గురించి ఇంత అవమానకరంగా మాట్లాడరు' అని బండి సంజయ్ అన్నారు.నాకు ఎల్లప్పుడూ నేషనే ఫస్ట్..'భారత్‌లో అధికారాన్ని కోరుకుంటారని, ఇక్కడి ప్రజాధనంపై నియంత్రణ కావాలని కోరుకుంటారు. కానీ దేశాన్ని ప్రశంసించే విషయానికి వచ్చేసరికి, ఇతర దేశాలన్నీ గొప్పగా కనిపిస్తాయి. ఒకవైపు కాంగ్రెస్ వందేమాతరం పాడటం ఆపాలని కోరుతోంది. మన ఇంజినీర్లను 'క్రిమినల్ వేస్ట్' అంటూ అవమానిస్తోంది. మరోవైపు బీఆర్ఎస్ భారత్‌లో మంచి కాలేజీలు లేవని, ఇతర దేశాలు భారత్ కంటే మెరుగ్గా ఉన్నాయని చెబుతోంది. అలాంటి వాళ్లు నేను నా చెమటను త్రివర్ణ కండువాతో తుడుచుకున్నానని నా దేశభక్తిని ప్రశ్నిస్తున్నారు!. నా చివరి శ్వాస వరకు కాషాయ జెండాను, త్రివర్ణ పతాకాన్ని గర్వంగా ధరిస్తాను. ఈ దేశం నా చెమటను చూసింది. భారత్‌కు ఎప్పుడైనా అవసరమైతే నా రక్తాన్ని కూడా ఇస్తాను. మీరు నన్ను వెయ్యిసార్లు ప్రశ్నించినా, 'భారత్ మాతా కీ జై' అంటా. మీరు ఎప్పటికీ నన్ను అర్థం చేసుకోలేరు. మీకు దేశభక్తి ఒక చర్చ కావచ్చు. నాకు మాత్రం అది జీవితాంతం నమ్మిన సిద్ధాంతం. నాకు ఎల్లప్పుడూ నేషనే ఫస్ట్' అని బండి సంజయ్ పేర్కొన్నారు.

## రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రా? మంత్రగాడా? చంటి క్రాంతి కిరణ్ తీవ్ర ఆగ్రహం



**హైదరాబాద్, ఆగస్టు 16 :**సంగారెడ్డి సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో ప్రజా సమస్యలు, కరవు, సాగునీటి ప్రాజెక్టులపై మాట్లాడకుండా ప్రతిపక్ష నేతలపై వ్యక్తిగత విమర్శలు చేయడమేంటని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రా? మంత్రగాడా అని నిలదీశారు.కేసీఆర్‌ను పశుపతిలా ఫామ్‌హౌస్‌లో బంధించానని గతంలో రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను చంటి క్రాంతికిరణ్ గుర్తుచేశారు. ఏ క్షుద్ర విద్య నేర్చుకుని ఆయన్ను బంధించారో చెప్పాలని రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు. హరీశ్‌రావు తిరిగిన ఆలయాలనే పీసీసీ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు రేవంత్‌రెడ్డి తిరిగారని అన్నారు. అలా అని రేవంత్ రెడ్డి క్షుద్రపూజలు చేసి ముఖ్యమంత్రి అయ్యారని ఎప్పుడైనా అన్నామా అని నిలదీశారు. రేవంత్‌రెడ్డి కామాఖ్య ఆలయానికి ఎందుకు వెళ్లారో అందరికీ తెలుసని వ్యాఖ్యానించారు.రాష్ట్రంలో కరువును ఎలా ఎదుర్కోవాలో ఆలోచించకుండా క్షుద్ర పూజలంటూ కల్లిబొల్లి మాటలు చెబుతున్నారని విమర్శించారు. సంగమేశ్వర-బసవేశ్వర ప్రాజెక్టుపై సంగారెడ్డిలో సీఎం ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. నిత్యం ప్రజల్లో ఉండే హరీశ్‌రావును పిచ్చి ఆరోపణలతో దెబ్బతీయాలని చూస్తున్నా అది సాధ్యం కాదన్నారు

## బీసీ కులగణనపై మాట మార్చిన మోదీ.



**హైదరాబాద్ :**బీసీ కులగణన విషయంలో ప్రధాని నరేంద్ర మోదీ మాట మార్చి బీసీలను మోసం చేస్తున్నారని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ ఆరోపించారు. బీసీ కులాల లెక్కలను శాస్త్రీయంగా చేపట్టాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన గెజిట్ నోటిఫికేషన్‌ను వెంటనే సవరించి బీసీ కులగణనకు స్పష్టమైన విధానం ప్రకటించాలని కోరారు.ఏప్రిల్ 1, 2025న ఢిల్లీలో జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో తదుపరి జనగణనలో బీసీ కులగణన చేపడతామని నిర్ణయించి, ప్రధాని మోదీ స్వయంగా ప్రకటించారని శ్రీనివాస్‌గౌడ్ గుర్తు చేశారు. అయితే ప్రస్తుతం జరుగుతున్న జనగణనలో బీసీల కులాల వివరాలను సేకరించడంపై కేంద్రం చిత్తశుద్ధితో వ్యవహరించడం లేదని విమర్శించారు.ఏప్రిల్ 2026 నుంచి మొదటి దశ జనగణనలో కుటుంబాల లెక్కింపు చేపట్టిన సమయంలో ఓబీసీ కుటుంబాలను కూడా లెక్కించాలని బీసీ సంఘాలు డిమాండ్ చేసినా కేంద్రం పట్టించుకోలేదని శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. ఎస్సీ, ఎస్టీ కుటుంబాలతోపాటు ఓబీసీ కుటుంబాల వివరాలను కూడా సేకరించాలని ప్రతిపక్షాలు పార్లమెంటులో డిమాండ్ చేసినప్పుడు రెండో దశలో బీసీ కులగణన చేపడతామని కేంద్రం హామీ ఇచ్చిందని తెలిపారు. అయితే ఆగస్టు 14న కేంద్రం విడుదల చేసిన గెజిట్ నోటిఫికేషన్‌లో 40 ప్రశ్నలు పొందుపరిచినా.. ఎస్సీ, ఎస్టీలకు చెందిన కులం వివరాలు అడిగే విధానం ఉన్నప్పటికీ ఓబీసీలకు సంబంధించి 'మీరు ఓబీసీనా? అయితే ఏ కులం?' అనే ప్రశ్నను చేర్చలేదని ఆయన పేర్కొన్నారు.బీసీ జాబితాను ప్రకటించకుండా, ప్రతి కులానికి ప్రత్యేకమైన యూనిక్ నంబర్ కేటాయించకుండా బీసీ కులాల లెక్కలను ఏ విధంగా సేకరిస్తారో కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేయాలని శ్రీనివాస్‌గౌడ్ డిమాండ్ చేశారు. తెలంగాణ, బిహార్‌లో జరిగిన కులగణన విధానాలను కేంద్రం నమూనాగా తీసుకోవాలని కోరారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, ఇతర అగ్రకులాల జాబితాలను విడుదల చేసి.. ప్రతి కులానికి ప్రత్యేక కోడ్ కేటాయించి శాస్త్రీయ పద్ధతిలో కులగణన నిర్వహించాలని సూచించారు.


# కల్తీకి చెక్ పెట్టేలా కొత్తగా టీజీ సేఫ్ - ఫుడ్‌సేఫ్టీ, డ్రగ్స్ కంట్రోల్ శాఖల విలీనం



**హైదరాబాద్ :** తెలంగాణలో ఫుడ్ సేఫ్టీ, డ్రగ్స్ కంట్రోల్ వ్యవ స్థలో ప్రభుత్వం కీలక మార్పులు చేసింది. ఆహా ర కల్తీ, డ్రగ్స్ వ్యాపారంపై ఉక్కుపాదం మోపు తామని స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన ప్రకటన మేరకు తెలంగాణ స్టాండర్డ్స్ అథారిటీ ఫర్ ఫుడ్ అండ్ ఎసెన్షియల్ డ్రగ్స్ - టీజీ సేఫ్‌ను ఏర్పా టు చేసింది.టీజీ-సేఫ్ కమిషనర్‌గా అవినాష్ మొహంతి : ఫుడ్ సేఫ్టీ, డ్రగ్ కంట్రోల్ అడ్మిని స్ట్రేషన్‌ను విలీనం చేసి టీజీ-సేఫ్‌ను ఏర్పాటు చేసిన ప్రభుత్వం, ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం డైరెక్టర్ జనరల్, డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్‌గా బాధ్యతలు నిర్వహిసు _న్న అవినాష్ మొహంతిని టీజీ-సేఫ్ కమిషన ర్‌గా నియమించింది. ఫుడ్ సేఫ్టీ స్టాండ్ యాక్ట్-2026 ప్రకారం టీజీ-సేఫ్ కమిషనర్ అధికారాలు, విధులు నిర్వహించనున్నారు. ఫుడ్ సేఫ్టీ ఉల్లంఘనలపై మరింత సమన్వయంతో చర్యలు తీసుకునే దిశలోనే ఈ నిర్ణయం తీసుకున్నట్టు ప్రభుత్వం తెలిపింది.ఆహార కల్తీలకు అడ్డుకట్ట : తెలంగాణ రాష్ట్రంలో నకిలీ, నాణ్యత లేని మందుల అక్రమ రవాణా, విక్రయాలు, హోటళ్లు, దుకాణాల్లో జరిగే ఆహార కల్తీలకు టీజీ సేఫ్ అడ్డుకుంటోంది. టీజీ సేఫ్ పరిధిలో డ్రగ్ అడ్మినిస్ట్రేషన్, ఫుడ్ సేఫ్టీతో పాటు ఎన్‌ఫోర్స్‌మెంట్, లీగల్ విభాగాలు సమన్వయంతో పనిచేస్తాయి.హెచ్? ఫాస్ట్?తో పాటు టీజీ సేఫ్! : అధికార యంత్రాంగం ఎన్ని కఠిన చర్యలు తీసుకుంటున్నా ఆహార కల్తీ ఆగడం లేదు. ఇంట్లో వండే ఆహార పదార్థాలే కాదు హోటళ్లలో కూడా కల్తీ బయట పడుతోంది. ఇటీవల కొన్ని హోటళ్లలో నాలుగైదు రోజులుగా నిల్వ చేసిన మటన్, చికెన్‌ను స్వాధీనం చేసుకున్నారు. వీటన్నింటికీ ప్రజల నిర్లక్ష్యం కూడా కొంత కారణం అవుతోంది. ఇటీవల హైదరాబాద్ కాటేదాన్ కేంద్రంగా సాగుతున్న మసాలాల కల్తీ రాకెట్‌ను హైదరాబాద్ ఫుడ్ అడల్ట్రేషన్ సర్వైలెన్స్ టీం బయటపెట్టింది. హైదరాబాద్‌కు చెందిన ముగ్గురు ప్రధాన నిందితులను అరెస్టు చేసి, ఏకంగా 25,300 కిలోల కల్తీ మసాలా దినుసులను స్వాధీనం చేసుకుంది. హైదరాబాద్ నగరంలో పుట్టగొడుగుల్లా కల్తీ ఆహారం పదార్థాల తయారీ కేంద్రాలు వెలిశాయని వీటిపై ఉక్కుపాదం మోపేందుకే సీపీ సజ్జనార్ సూచనతో 'హైదరాబాద్ ఫుడ్ అడల్ట్రేషన్ సర్వైలెన్స్ టీమ్' (ఎ-ఫీూూ) ఏర్పాటు చేశారు. దానితో పాటు టీజీ సేఫ్?ను సైతం ఏర్పాటు చేశారు.ఆహార భద్రతా ప్రమాణాల చట్టం-2006 : స్వాతంత్ర్యం తర్వాత దేశవ్యాప్తంగా ఏకీకృత ఆహార ప్రమాణాలను నిర్దేశించేందుకు ప్రవేశపెట్టిన ఆహార కల్తీ నిరోధక చట్టం-1954 స్థానంలో ప్రవేశపెట్టిన ఆహార కల్తీ నిరోధక చట్టం-2006 ఎఫ్?ఎస్?ఎస్?ఏఐ వంటి సంస్థల ఏర్పాటుకు తోడ్పాటును అందించింది. అధికారులకు తనిఖీలు, నమూనాల సేకరణకు చట్టపరమైన అధికారాల ను ఇచ్చింది. అయితే ప్రస్తుతం ఉన్న సవాళ్లను తట్టుకునేందుకు ఈ చట్ట పరిధి సరిపోవడం లేదు. అందువల్ల ఆహార భద్రతా ప్రమాణాల చట్టం-2006ను యథాతథంగా కొనసాగిస్తూనే సంఘటిత రూపం దాల్చిన తీవ్రమైన కేసుల్లో నేర న్యాయవ్యవస్థను మరింత బలంగా అనుసంధానం చేయాలి. డబ్బులకు ఆశపడి విషపూరిత పదార్థాలను ఆహారంలో కలిపి ప్రజల ప్రాణాలను పణంగా పెట్టే కల్తీదారులను కేవలం నాణ్యతా ప్రమాణాల్లో స్వల్ప లోపాలకు బాధ్యులైన సాధారణ విక్రేతలతో చూడరాదు. అందుకు చట్టాలను పటిష్ఠం చేసి కల్తీదారులకు కఠిన శిక్షలు పడేలా చేయాలి.




# జర్నలిస్టులకు ఓనమాలు నేర్పుతున్న కుత్బుల్లాపూర్ తహసీల్దార్..!



| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 329/1 | | Gairan Sarkari | 125-25 | 2 | | | 281, 282 | 284, 289 | Government |
| 329/2 | | Loani patta | 9-13 | 24 | | | 281, 282 | 284, 239 | Government |
| 329/3 | | Loani patta | 16-30 | 24 | - | | 281, 282 | 284, 289 | Government |
| 329/4 | | Loani patta | 11-02 | 24 | - | | 281, 282 | 284, 289 | Government |
| 329/5 | | Loani patta | 15-15 | 24 | - | | 281, 282 | 284, 289 | Government |
| 329/6 | | Loani patta | 11-01 | 24 | - | | 281, 282 | 284, 289 | Government |
| 329/7 | | Loani patta | 15-20 | 24 | - | | 281, 282 | 284, 289 | Government |
| 329/8 | | Loani patta | 16-28 | 24 | - | | 281, 282 | 284, 289 | Government |
| 329/9 | | Loani patta | 20-17 | 24 | - | | 281, 282 | 284, 289 | Government |

## కబ్జా చేస్తే నికేంటి.?
## వార్త ఒకేసారి రాయాలి

- వివరణకు నిర్లక్ష్యపు సమాధానం ఇస్తున్న రెవిన్యూ అధికారి
- ప్రజాప్రతినిధుల ఒత్తిళ్లకు తలొగ్గరనే?
- రెవిన్యూ కార్యాలయాన్ని కూతవేటి దూరంలో కోట్ల విలువ చేసే భూమి కబ్జా
- జరుగుతుంటే మౌనం వహిస్తున్నరని ఆరోపిస్తున్న స్థానికులు
- అధికారి తమ డ్యూటీ సక్రమంగా నిర్వహిస్తే
- వివరణ అడగాల్సిన అవసరం ఉండదని నిపుణుల హితవు



ప్రభుత్వ సర్వే నెంబర్ 329లో వెలసిన 5 అంతస్తుల భవనం


**ఆదాబ్ సైబరాబాద్, కుత్బుల్లాపూర్ :** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా లోని కుత్బుల్లాపూర్ మండల కార్యాలయం వద్ద నుండి కూతవేటి దూరంలో కోట్ల రూపాయల ప్రభుత్వ భూమి కబ్జా అవుతుంటే స్థానిక రెవిన్యూ అధికారులు మౌనం వహిస్తున్నారు. ఓ పార్టీ ప్రజాప్రతినిధి చేస్తున్న ఈ అక్రమ నిర్మాణనికి అధికారులు ముందుండి సహకరిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ స్థలంలో చిన్న గుడిసె వేస్కుంటేనే ఆకాశం బద్దలైనట్టు హడావిడిగా కూల్చేసే వారు సైలెంటుగా ఉండడం చూస్తుంటే పలు రకాల అనుమానాలు కలుగుతున్నాయి. వివరాల్లోకి వెళ్తే .. గాజులరామారం గ్రామా సర్వే నెంబర్ 329లో దాదాపు 225 ఎకరాల గైరన్ సర్కారీ భూమి రికార్డులో ఉన్నది. అయితే కొందరు అక్రమార్కులు ఇష్టానుసారంగా కబ్జాలు చేసి లేఔట్లు వేసి అమ్ముకున్నారు. ఈ విషయం పై కొందరు ప్రైవేట్ వ్యక్తులు గౌరవ హై కోర్ట్ లో పిటిషన్లు సైతం వేశారు. ప్రభుత్వ భూమి రక్షించడంలో ప్రైవేట్ వ్యక్తులకు ఉన్నత సోయి కుత్బుల్లాపూర్ రెవిన్యూ అధికారులకు లేదని సర్వే నెంబర్ 329లో నిర్మిస్తున్న 5 అంతస్తుల భావాన్ని చూస్తే స్పష్టవుతుంది. ఈ నిర్మాణం స్థానిక ప్రజాప్రతినిధి కాబట్టి రెవిన్యూ అధికారులు చర్యలు తీసుకోవడం లేరని తెలుస్తోంది. గౌరవ ఉన్నత కోర్టులో సర్వే నెంబర్ పై పెండింగ్ కేసు ఉన్న అధికారులు చర్యలు తీసుకోవడం లేరని మండిపడుతున్నారు ప్రజలు. తూతుమంత్రంగా నోటీసులు జారీచేసి చేతులు దులుపు కున్నారని సమాచారం వినిపిస్తుంది.


## తహసీల్దార్-ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ స్థాయి మరిచి

స్థానికంగా విధులు నిర్వహిస్తున్న కొందరు జర్నలిస్టులుకు తహసీల్దార్ పోంతేనా లేని సమాధానం ఇస్తూ వ్యంగ్యంగా మాట్లాడంపై మండిపడుతున్నారు. సర్ కబ్జా జరుగుతుందని తెలిపితే "కబ్జా జరిగితే నీకేంటి" అనడం, సర్ ప్రచురణ జరిగిన వార్త పై వివరణ ఇవ్వండి లేదా నోటీసులు చూపండి వివరణ రాస్కుంటాం మని చెబితే "వార్త ఒక్కసారి రాయాలి రెండో సారి రాయద్దు" అని సమాధానం ఇవ్వడం. సర్ ఫిర్యాదు ఇచ్చారు చర్యలు తీసుకోరా అని అడిగితే చర్యలు తీసుకుంటాం ఫిర్యాదు చేసారు కదా వెళ్ళండి అని దురుసుగా వ్యవహరించడం, ఒక ప్రజాప్రతిధి కబ్జా చేస్తుంటే తహసీల్దార్-ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ మౌనంగా ఉంటూ స్థాయిని మర్చిపోయి రిప్లై ఇవ్వడం సరికాదని నిపుణులు సూచిస్తున్నారు.

## ఇప్పటికైనా చర్య తీస్కోండి సారూ..

గాజులరామారం గ్రామం సర్వే నెంబర్ 307,342,335,329,348 ఇలా చెప్పుకుంటే పోతే దాదాపు పన్నెడు వదల (1200) ఎకరాల ప్రభుత్వ భూమి ఇప్పటికే కబ్జాకు గురైంది. ఇంకా మిగులున్న భూమినైనా రక్షించాలని ప్రజా అవసరాలకు తీస్కోరావాలని స్థానికులు కోరుతున్నారు. గతంలో అనగా 2024లో తహసీల్దార్ గా విధులు నిర్వహించిన అబ్దుల్ రెహమాన్ కొన్ని సర్వే నంబర్లను పేర్కొంటూ వాటికీ పట్టణ ప్రణాళిక అధికారులు నిర్మాణ అనుమతులు ఇవ్వరాదని, అలాగే ఆక్రమించి నిర్మించిన భవనాలకు ఇండ్లకు విద్యుత్ కనెక్షన్ మీటర్లు ఇవ్వకూడదని ఒక సర్కులర్ జారీ చేసారు. అయొక్క నోటీసును పునరుద్ధరణ చేసి ప్రభుత్వ భూమిని రక్షించాలి విజ్ఞప్తి చేస్తున్నారు గాజులరామారం ప్రజలు.





EDITOR PRINTER AND PUBLISHER OWNED BY BILLALPURSARA SHIVA KUMAR, PRINTING AT RIYAZ PRINTING PRESS, S NO 22-8-161, BEHIND NAYAAB HOTEL, CHATTA BAZAR, HYDERABAD, TELANGANA - 500002 AND PUBLISHED FROM H.NO: 2-1-602, TARAKARAMA NAGAR, YELLAMMABANDA, KUKATPALLY, MEDCHEL- MALKAJGIRI DIST, TELANGANA-500 072. PRGI: TGTEL/26/A4985. PHONE NO: +91 8686861338, +91 81215 50907 EMAIL : shivakumarlal@gmail.com

# మమతా బెనర్జీ సన్నిహితుడి అనుమానాస్పద మృతి



**బంగాల్ :** బంగాల్ అసెంబ్లీ మాజీ డిప్యూటీ స్పీకర్, ఐదుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన ఎవీజ నేత ఆశిష్ బెనర్జీ ఆత్మహత్య చేసుకున్నారు. మమతాబెనర్జీకి అత్యంత నమ్మకస్తుడిగా పేరున్న ఆశిష్ బెనర్జీ, బీర్‌భూమ్ జిల్లాలోని రాంపూర్హాత్ పార్టీ కార్యాలయంలో ఉరికి వేలాడుతూ విగతజీవిగా కనిపించారు. తన నివాసానికి చేరువలోనే ఉన్న ఆ టీఎంసీ పార్టీ కార్యాలయంలో ఆశిష్‌బెనర్జీ రాసిన ఆత్మహత్య లేఖ కూడా లభించింది. ఈ ఆత్మహత్య లేఖలో పదవిలో ఉన్నప్పుడు తనపై వచ్చిన అవినీతి ఆరోపణలను ప్రస్తావించినట్లు తెలుస్తోంది. తన మరణానికి ఎవరూ బాధ్యులు కారని బెనర్జీ పేర్కొన్నట్లు, అలాగే రాజకీయా ల్లోకి రావడం పట్ల విచారం వ్యక్తం చేసినట్లు సమాచారం. ఈ విషయాన్ని బీర్‌భూమ్ పోలీసులు ధ్రువీకరించారు. అర్ధరాత్రి వరకు ఆయన బాగానే ఉన్నారన్న కుటుంబసభ్యులు ఉదయం స్థానికంగా జాతీయజెండా కూడా ఎగరవేశారని బెనర్జీ కుటుంబసభ్యులు తెలిపా రు. అర్ధరాత్రి వరకు ఆయన బాగానే ఉన్నారని, అప్పటిదాకా అందరితో మాట్లాడారని బెనర్జీ కుటుంబస భ్యులు చెప్పారు. ఉదయం నిద్రలేచిన తర్వాత ఆయన గదిలో లేరని, పార్టీ కార్యాలయానికి వెళ్లి చూడగా సీలింగ్ ఫ్యాన్‌కు ఉరి వేసుకుని కనిపించినట్లు పేర్కొన్నారు. సమాచారం అందుకున్న రాంపూర్హాత్ పోలీసులు అక్కడికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టానికి తరలించారు. తృణమూల్ నేత మృతి విషయం తెలుసుకున్న పార్టీ కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పార్టీ కార్యాలయం వద్దకు చేరుకున్నారు. డిప్యూటీ స్పీకర్‌గా విధులుకాగా, ఆశిష్ బెనర్జీ రాంపూర్హాట్ నియోజ కవర్గం నుంచి ఐదుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యా రు. 2001 నుంచి 2026 వరకు 25 ఏళ్లపాటు ఆ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించారు. బంగాల్ విద్యా, వ్యవసాయ శాఖ మంత్రిగా పని చేశారు. 2021లో రాష్ట్ర శాసనసభ డిప్యూటీ స్పీకర్‌గా విధులు నిర్వర్తించారు. 2026 అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ నేత ధ్రువ్ సాహా చేతిలో 24,000కు పైగా ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యారు. బెనర్జీ మృతిపై అనేక అనుమానాలు!అయితే ఎన్నికల్లో ఓడిపోయిన తర్వాత బెనర్జీ క్రియాశీల రాజకీయాల్లో పెద్దగా చురుకుగా కనిపించలేదని పార్టీ వర్గాలు తెలిపాయి. జిల్లా అధ్యక్షుడిగా పార్టీ బలమైన నాయకుడు అనుబ్రత మండల్ ఉన్న సమయంలో బీర్భూమ్‌లో బెనర్జీ ప్రముఖ టీఎంసీ నాయకుడిగా ఉండేవారు. ఈ ఏడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో టీఎంసీ ఓడిపోయి 15 ఏళ్ల పాలన ముగిసిన తర్వాత బంగాల్ రాజకీయ ముఖచిత్రం గణనీయంగా మారిన తరుణంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఇప్పటికే అనేక మంది మాజీ టీఎంసీ శాసనస భ్యులు, నాయకులు అవినీతికి సంబంధించిన విచారణలు, అరెస్టులను ఎదుర్కొంటున్నారు. ఈ క్రమంలోనే బెనర్జీ మరణించడం పలు అనుమానాలకు దారి తీస్తోంది. బెనర్జీ ఆత్మహత్య చేసుకున్నారా? ఒకవేళ చేసుకుంటే ఆ తీవ్ర నిర్ణయం తీసుకోవడానికి గల కారణాలు ఏమిటనే దానిపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఆయన మరణానికి దారితీసిన కచ్చితమైన పరిస్థితులు ఇంకా తెలియరాలేదని తెలిపారు. పోస్ట్‌మార్టం నివేదిక, లభించిన లేఖలోని వివరాలు ఆయన మరణానికి సంబంధించిన పరిస్థితులపై మరింత స్పష్టతనిస్తాయని భావిస్తున్నారు.

# పాల ఉత్పత్తుల కల్తీపై యూపీ సర్కార్ కఠిన చర్యలు



**ఉత్తర ప్రదేశ్:** ప్రజారోగ్యాన్ని కాపాడే దిశగా యూపీ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. పాలు, పాల ఉత్పత్తుల కల్తీకి పాల్పడే సంస్థలను మూసేసి, వాటి లైసెన్స్ రద్దు చేసేందుకు నిర్ణయించింది. ఆహార నాణ్యత నిబంధనలపై ఇటీవల ఎఫ్ఎస్‌డీఏ ఆదేశాలకు అదనంగా మరిన్ని కఠిన చర్యలు తీసుకునేందుకు యోగి సర్కారు నిర్ణయించింది. గతంలో కల్తీ ఉదంతాలు బయటపడిన సందర్భాల్లో ఆయా సంస్థల్లోని శాంపిల్స్ సేకరించి పరీక్షలకు పంపించేవారు. కేసులు నమోదు చేసేవారు. ఇందుకు అదనంగా ఇకపై పాలు, పాల ఉత్పత్తుల్లో హానికారక పదార్థాలు, నిషేధిత కొవ్వు పదార్థాలు ఉన్నట్టు ఆరోపణలు వస్తే ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ యాక్ట్-2006 సెక్షన్ 34 ప్రకారం సంబంధిత తయారీ యూనిట్‌లో తక్షణం కార్యకలాపాలను నిలిపివేస్తారు. తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకూ ఆరోపణలు ఎదుర్కొంటున్న సంస్థలు ఎలాంటి కార్యకలాపాలు చేపట్టకూడదు. ఆయా కేంద్రాల్లోని డెయిరీ ఉత్పత్తులు అన్నిటినీ సీజ్ చేస్తారు. ఇక కల్తీ జరిగినట్టు, హానికారక పదార్థాలు ఉన్నట్టు నిర్ధారణ అయితే నిబంధనల ఉల్లంఘించిన సంస్థల లైసెన్స్‌ను రద్దు చేయడంతో పాటు ఆ బ్రాండ్ ఉత్పత్తుల విక్రయాలపై రాష్ట్రవ్యాప్త నిషేధం విధిస్తారు. పాల విక్రయాలు, పాల ఉత్పత్తుల నాణ్యత కచ్చితంగా నిబంధనలకు అనుగుణంగా ఉండాలని ఫుడ్ సేఫ్టీ కమిషనర్ డా. రోషన్ జేకబ్ స్పష్టం చేశారు.

# ఎల్పీజీ ఉత్పత్తి పెంచండి.. చమురు కంపెనీలకు టార్గెట్ విధించిన కేంద్రం



**న్యూ ఢిల్లీ :** ఇరాన్ యుద్ధం కారణంగా దేశంలో ఎల్పీజీ గ్యాస్ కొరత ఏర్పడిన సంగతి తెలిసిందే. గృహ, ఎల్పీజీ వాణిజ్య సిలిండర్లు లభించడం కష్టమైపోయింది. బ్లాక్ మార్కెట్‌లో డబుల్, ట్రిపుల్ రేట్లు పెట్టి కొనాల్సి వస్తోంది. ఈ నేపథ్యంలో ఎల్పీజీ ఉత్పత్తి పెంచాలని కేంద్రం నిర్ణయించింది. ఈ మేరకు దేశంలోని చమురు ఉత్పత్తి, రిఫైనరీ సంస్థలకు ఈ నెల 13న కీలక ఆదేశాలు జారీ చేసింది. ఎల్పీజీ ఉత్పత్తి పెంచాలని ఆదేశించింది. రోజుకు 63,810 టన్నుల ఎల్పీజీ ఉత్పత్తి చేయాలని దేశంలోని 21 రిఫైనరీలను ఆదేశించింది. ఈ టార్గెట్ చాలా పెద్దది.గత మార్చితో ముగిసిన 2026 ఆర్థిక సంవత్సరంలో జరిగిన ఎల్పీజీ ఉత్పత్తికి ఇది రెట్టింపుకంటే ఎక్కువ. అలాగే, ప్రస్తుతం దేశంలో ఒక రోజు వినియోగమవుతున్న గ్యాస్‌లో 70 శాతం. అయితే, ఇది ఇప్పటికిప్పుడే సాధ్యమయ్యే పరిస్థితి లేదు. ప్రస్తుతం విదేశాల నుంచి చమురు సరఫరా తగినంతగా లేకపోవడే ఇందుకు కారణం. కొద్ది రోజులుగా హోర్ముజ్ జలసంధి మూసి ఉండటంతో గల్ఫ్ దేశాల నుంచి వచ్చే ముడి చమురు భారీగా తగ్గింది. ఈ నేపథ్యంలో తగినంత చమురు దిగుమతి జరిగితే, రిఫైనరీ కంపెనీలు ఈ టార్గెట్‌ను అందుకుంటాయి. దేశంలో ఉన్న రిఫైనరీ కంపెనీలలో 18 రిఫైనరీలు ప్రభుత్వం రంగ సంస్థలే.

# 'సీఎం హత్యకు రెడీ' అంటూ ప్రకటించిన వ్యక్తి అరెస్ట్

**గౌహతి, ఆగస్టు16:** తనకు కోటి రూపాయిలు ఇస్తే.. అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మను హత్య చేస్తానని.. అందుకు తన సెల్ నంబర్‌ను సంప్రదించాలంటూ ప్రకటన చేసిన వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. అతడి తండ్రి, సోదరుడితోపాటు మరో వ్యక్తిని అరెస్ట్ చేశామని అస్సాం పోలీసులు వెల్లడించారు. మోరిగావ్ జిల్లాలో శనివారం రాత్రి ఈ ముగ్గురిని అదుపులోకి తీసుకున్నామని తెలిపారు. సీఎం శర్మ హత్యకు సోషల్ మీడియాలో ప్రకటించిన సెల్ నంబర్ ఆధారంగా ఈ కేసు దర్యాప్తు చేపట్టినట్లు వారు వివరించారు. దీనిపై విచారణ చేపట్టగా.. ఆ నంబర్ అబ్దుల్ ముతాలేబ్ పేరు మీద ఉందని అన్నారు. అతడు వృత్తిరీత్యా టైలర్‌గా జీవనంగా సాగిస్తున్నారని పేర్కొన్నారు. 80వ స్వాతంత్ర్య వేడుకలను పురస్కరించుకుని గౌహాటిలోని ఖానాపారాలో శుక్రవారం సీఎం హిమంత బిశ్వ శర్మ రాష్ట్ర





ప్రజలను ఉద్దేశించి మీడియాలో లైవ్‌లో ప్రసంగించారు. ఈ సందర్భంగా అస్సాం సీఎంను తాను హత్య చేస్తానని ప్రకటించాడు. అందుకు కోటి రూపాయిలు ఇస్తే ఆ పని చేస్తానని వెల్లడించారు. అందుకు తన సెల్ నంబర్ సంప్రదించాలని సోషల్ మీడియాలో ప్రకటించాడు. అదే సమయంలో పాకిస్థాన్‌ను అనుకూలంగా.. భారత్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశాడు. దీంతో ఈ విషయం ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లింది.దాంతో భూరగావ్ పోలీసులు రంగంలోకి దిగి.. విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా సోషల్ మీడియాలో సెల్ నంబర్ ఆధారంగా దర్యాప్తు చేపట్టి.. అబ్దుల్ ముతాలేబ్‌ను అరెస్ట్ చేశారు. అనంతరం అతడి తండ్రి, సోదరుడితోపాటు మరో వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. వారందరిని పోలీసులు విచారిస్తున్నారు. ఈ ప్రకటన అబ్దుల్ ముతాలేబ్ ఒక్కరే చేశారా? లేకుంటే.. దీని వెనుక ఎవరైనా ఉన్నారా? అనే కోణంలో దర్యాప్తు చేపట్టారు. సోషల్ మీడియాలో వచ్చిన బెదిరింపు ఆరోపణలపై దర్యాప్తు కొనసాగుతోంలేకుంటే.. దీని వెనుక ఎవరైనా ఉన్నారా? అనే దని పోలీసులు చెప్పారు. ఆ కేసుకు సంబంధించి అందుబాటులో ఉన్న డిజిటల్ ఆధారాలను కూడా పోలీస్ ఉన్నతాధికారులు వివరించారు.

# మాజీ ప్రధాని వాజ్ పేయికి నివాళులు అర్పించిన ముర్ము, మోదీ



**న్యూ ఢిల్లీ :** భారత మాజీ ప్రధానమంత్రి దివంగత అటల్ బిహారీ వాజ్‌పేయి వర్ధంతి సందర్భంగా ఢిల్లీలో ని 'సదైవ్ అటల్' (వాజ్‌పేయి స్మారక చిహ్నం) వద్ద ఆదివారం ఉదయం పలువురు రాజకీయ ప్రముఖులు నివాళులు అర్పించారు. ఆ కార్య క్రమంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధానమం త్రి నరేంద్రమోదీ, ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృ ష్ణన్‌తో సహా పలువురు ప్రముఖులు పాల్గొని మాజీ ప్రధానికి అంజలి ఘటించారు. 'జీవితం మొత్తం దేశ సేవకై అంకితం చేసిన గొప్పనేత'2018లో ఇదే రోజున తుదిశ్వాస విడిచిన వాజ్‌పేయిని ఈ సందర్భంగా మోదీ స్మరించుకున్నారు. వాజ్‌పేయి ఒక అసాధారణ రాజనీతిజ్ఞుడు అని అభివర్ణించారు. ఆయన దార్శనికత, నాయకత్వం, సుపరిపాలన, ప్రజా సంక్షేమం పట్ల నిబద్ధత తరతరాలకు స్ఫూర్తినిస్తూనే ఉన్నాయని పేర్కొన్నారు. "అటల్ బిహారీ తన జీవితాన్ని దేశ సేవకు అంకితం చేశారు. ఆయన మాటలు, కృషి తరతరాలకు స్ఫూర్తినిచ్చాయి. ఆయన నాయకత్వం మన దేశాన్ని బలోపేతం చేసింది. సుపరిపాలన, ప్రజా సంక్షేమంపై ఆయనకున్న శ్రద్ధ మనకు ఎల్లప్పుడూ మార్గదర్శకంగా ఉంటుంది" అని మోదీ ఎక్స్?పోస్టులో పేర్కొన్నారు.కార్గిల్ యుద్ధంతో దేశ శక్తిని యావత్ ప్రపంచానికి చాటిచెప్పిన నేతమరోవైపు, కేంద్ర హోం మంత్రి అమిత్ షా కూడా వాజ్‌పేయికి ఘన నివాళులర్పించారు. దేశ సేవకోసం తన జీవితాన్ని అంకితం చేసిన దేశభక్తుడిగా, రాజకీయవేత్తగా వాజ్?పేయిని గుర్తుచేసుకున్నారు. "మాజీ ప్రధానమంత్రి, బీజేపీ వ్యవస్థాపకుడు, భారతరత్న, పూజ్య అటల్ బిహారీ వాజ్‌పేయి గారి వర్ధంతి సందర్భంగా, ఆయనకు నివాళులు అర్పిస్తున్నాను. వాజ్?పేయి తన జీవితంలోని ప్రతి క్షణాన్ని దేశ సేవకు అంకితం చేసిన అత్యద్భుతమైన దేశభక్త రాజకీయవేత్త. అణు పరీక్షలు, కార్గిల్ యుద్ధం ద్వారా భారతదేశ శక్తిని యావత్ ప్రపంచానికి చాటిచెప్పారు. అలాగే, విలువలతో కూడిన రాజకీయాలు అంత్యోదయ, సుపరి పాలన అనే ఆశయాలను తొలిసారిగా క్షేత్రస్థాయికి తీసుకువచ్చారు. ఆయన మహోన్నత వ్యక్తిత్వం, నాయకత్వం ప్రతి బీజేపీ కార్యకర్తను దేశ నిర్మాణం వైపు ఎల్లకాలం ప్రేరేపిస్తూనే ఉంటాయి" అని ఎక్స్ పోస్ట్‌లో పేర్కొన్నారు. కాగా, ఈ కార్యక్రమంలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, బీజేపీ అధ్యక్షుడు నితిన్ నబీన్, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, ఢిల్లీ ముఖ్యమ ంత్రి రేఖా గుప్తా వాజ్‌పేయికి నివాళులర్పిం చేందుకు 'సదైవ్ అటల్' వద్ద హాజర య్యారు. మూడుసార్లు ప్రధానమంత్రిగా సేవలువాక్చాతుర్యం, పార్లమెంటరీ సేవ, రాజనీతిజ్ఞతకు ప్రసిద్ధి చెందిన వాజ్‌పేయి, భారతీయ జనతా పార్టీ(బీజేపీ) వ్యవస్థాపక నాయకుల్లో ఒకరు. పార్టీ రాజకీయ ప్రస్థానాన్ని తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషించారు. ఆయన ప్రధాన మంత్రిగా ఉన్న కాలంలో, మౌలిక సదుపాయాలు, దౌత్యం, ఆర్థిక విధానం, జాతీయ భద్రత వంటి రంగాల్లో భారతదేశం అనేక రంగాల్లో పరిణామాం చెందింది. వాజ్‌పేయి మూడుసార్లు భారత ప్రధానమంత్రిగా పనిచేశారు. 1996లో ఆయన తొలిసారి ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టగా, అది కేవలం 13 రోజులు మాత్రమే కొనసాగింది. ఆయన 1998 నుంచి 1999 వరకు 11 నెలల పాటు, ఆ తర్వాత 1999 నుంచి 2004 వరకు పూర్తి ఐదేళ్ల పాటు ప్రధానమంత్రిగా పనిచేశారు. వాజ్‌పేయి ఒక ప్రముఖ హిందీ కవి కూడా. ఆయన తన పార్లమెంటరీ జీవితం, ప్రజా జీవితం కారణంగా రాజకీయ వర్గాలకు అతీతంగా విస్తృతంగా గౌరవం పొందారు. ప్రసిద్ధి చెందిన వాజ్‌పేయి, భారతీయ జనతా దేశానికి ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా, 2015లో భారతదేశపు అత్యున్నత పౌర పురస్కారమైన భారతరత్నను ఆయనకు ప్రదానం చేశారు. కాగా, వాజ్‌పేయి 93 ఏళ్ల వయసులో 2018 ఆగస్టు 16న కన్నుమూశారు. ఆయన జీవితం, రాజకీయ సేవ, వారసత్వాన్ని స్మరించుకునే సందర్భంగా ఏటా ఆయన వర్ధంతిని పాటిస్తారు.

# వందేమాతరం ఆలాపనపై వివాదం.. సోనియా గాంధీపై పోలీసులకు ఫిర్యాదు




**న్యూ ఢిల్లీ :** కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయంలో జరిగిన పంద్రాగస్టు వేడుకల్లో వందేమాతరం ఆలాపనను ఎంపీ సోనియా గాంధీ అడ్డుకున్నారని బీజేపీ ఆరోపిస్తోంది. ఈ క్రమంలో ఆదివారం కర్ణాటకలోని బీజేపీ నేతలు సీనియర్ నేత సోనియా గాంధీపై ఫిర్యాదు చేశారు. ఉర్వా పోలీస్ స్టేషన్‌లో కంప్లెయింట్ ఇచ్చారు.పంద్రాగస్టు వేడుకల సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నేతల తీరు జాతీయ గేయాన్ని అవమానించినట్టుగా ఉందని బీజేపీ ఆరోపిస్తోంది. ఇందుకు సంబంధించిన వీడియో కూడా వైరల్‌గా మారింది. జాతీయ గేయం ఆలాపన సందర్భంగా ఖర్గే, సోనియా గాంధీలు అసౌకర్యంగా ఉన్నట్టు వీడియోలో స్పష్టంగా కనిపిస్తోందని బీజేపీ ఎంపీ మనోజ్ తివారీ విమర్శించారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుల తీరు దురదృష్టకరమని బీజేపీ నేత షహనవాజ్ హుస్సేన్ అన్నారు. గేయ ఆలాపనకు అడ్డుపడే ప్రయత్నం జరిగినట్టు కనిపిస్తోందని అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ నాయకత్వం కావాలనే జాతీయ గేయాన్ని అవమానించిందని ఢిల్లీ మంత్రి కపిల్ మిశ్రా ఆగ్రహం వ్యక్తం చేశారు.బీజేపీ ఆరోపణలను కాంగ్రెస్ తోసిపుచ్చింది. ఆలాపన సజావుగా సాగుతోందా? లేదా? అనే విషయాన్ని సోనియా గాంధీ చెక్ చేశారని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. బీజేపీ ఫిర్యాదు నేపథ్యంలో ఇరు పార్టీల మధ్య వివాదం మరింత ముదిరింది.

# ఒమన్ చర్చలు వేరు.. హోర్ముజ్ తెరవడం వేరు

**టెహ్రాన్, ఆగస్టు 16:**




ఒమన్‌తో ఇరాన్ జరుపుతున్న చర్చలు కేవలం సాంకేతికపరమైన నావిగేషన్ మార్గాల ఖరారు కోసమేనని, హోర్ముజ్ జలసంధిని తెరవడానికి దీనికి సంబంధం లేదని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ స్పష్టం చేశారు. గతంలో ఉపయోగించిన సముద్ర రవాణా మార్గాలు ప్రస్తుతం పనిచేయడం లేదని, అందువల్ల నౌకల రాకపోకల కోసం తాత్కాలికంగా కొత్త రూట్‌ను డిజైన్ చేస్తున్నామని అరాగ్చీ తెలిపారు. ఒమన్‌తో జరుగుతున్న సంప్రదింపులు కేవలం నౌకల రాకపోకల కోసం మార్గాన్ని కేటాయించే సాంకేతిక చర్చలు మాత్రమే.. కొత్త సముద్ర మార్గాన్ని ఏర్పాటు చేసినంత మాత్రాన హోర్ముజ్ జలసంధిని వెంటనే తెరిచినట్లు కాదు. అమెరికా తనపై ఉన్న నిర్దిష్ట నిబంధనలు/షరతులను నెరవేర్చినప్పుడు మాత్రమే ఈ కీలక జలసంధి ద్వారా నౌకల రాకపోకలను పునఃప్రారంభించే అంశాన్ని పరిశీలిస్తామని అరాగ్చీ స్పష్టం చేశారు.

# ప్రసిద్ధి చెందిన వాజ్‌పేయి, భారతీయ జనతా

**న్యూ ఢిల్లీ :** మహిళా రిజర్వేషన్ల అమలుకు సంబంధించిన డీలిమిటేషన్ అనుబంధ బిల్లుకు మద్దతు ఇవ్వాలని ప్రతిపక్షాలకు ప్రధాని నరేంద్ర మోదీ చేసిన విజ్ఞప్తిపై కాంగ్రెస్ స్పందించింది. ఈ విజ్ఞప్తిని ఒక నాటకంగా అభివర్ణించింది. మోదీ ఏకైక అజెండా మహిళా రిజర్వేషన్ కాదని, తనను తాను కాపాడుకోవడమేనని ఎద్దేవా చేసింది. ప్రధాని మోదీ ఎర్రకోట నుంచి నీతులు చెప్పడం మానేసి 2029 ఎన్నికల్లో ప్రస్తుత లోక్‌సభ సభ్యుల సంఖ్య ఆధారంగానే మహిళా రిజర్వేషన్ కోటాను అమలు చేయాలని డిమాండ్ చేసింది. ఈ మేరకు మీడియా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి (కమ్యూనికేషన్స్) జైరాం రమేశ్ వ్యాఖ్యానించారు."1993లో 73, 74వ రాజ్యాంగ సవరణ బిల్లులు ఆమోదం పొందాయి. తద్వారా పంచాయతీలు, జిల్లా పరిషత్‌లు, బ్లాక్ పంచాయతీలు, మున్సిపాలిటీలలో మహిళలకు మూడింట ఒక వంతు రిజర్వేషన్లు దక్కాయి. రాజీవ్ గాంధీ మహిళా రిజర్వేషన్ల కోసం కృషి చేశారు. రాజ్యాంగంలో ఈ నిబంధనలను తీసుకురావడంలో కీలక పాత్ర పోషించారు. 2023 సెప్టెంబర్‌లో పార్లమెంట్‌లో 'నారీ శక్తి వందన్ అధినియం-2023' బిల్లు ఏకగ్రీవంగా ఆమోదం పొందింది. లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో మహిళా రిజర్వేషన్లను వెంటనే అమలు చేయాలని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే గట్టిగా డిమాండ్ చేశారు. లోక్‌సభలోని 543 మంది సభ్యుల సంఖ్య ఆధారంగా మహిళా రిజర్వేషన్లను అమలు చేయాలని కాంగ్రెస్, ఇతర ప్రతిపక్ష పార్టీలు పదేపదే కోరుతున్నాయి. ఈ లెక్కన నారీమణులకు 182 సీట్లు కేటాయించాల్సి ఉంటుంది. ఎర్రకోట నుంచి పదేపదే నీతులు బోధించడం, నాటకాలు ఆడడం ప్రధాని మోదీ మానుకోవాలి. 2029లో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో ప్రస్తుత లోక్‌సభ ఎంపీల సంఖ్య ఆధారంగా మహిళా రిజర్వేషన్లను అమలు చేయాలి."-- జైరాం రమేశ్, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిమహిళా రిజర్వేషన్‌ను డీలిమిటేషన్‌తో ముడిపెట్టడానికే మోదీ ప్రభుత్వం ఆసక్తి చూపిస్తోందని జైరాం రమేశ్ ఆరోపించారు. వర్షాకాల సమావేశాల్లో కూడా డీలిమిటేషన్‌తో కూడిన రాజ్యాంగ సవరణ బిల్లును ప్రవేశపెట్టలేకపోయిందని విమర్శించారు. మోదీ ప్రభుత్వానికి మూడింట రెండొంతుల మెజారిటీ లేదని, భవిష్యత్తులో కూడా అది రాదని వ్యంగ్యాస్త్రాలు సంధించారు.



నరేంద్ర మోదీ దౌత్యంపై లోక్‌సభలో విపక్షనేత రాహుల్ గాంధీ చేసిన విమర్శలను జైరాం రమేశ్ సమర్థించారు. "నేను దీనిని అవమానంగా చూడను. ఇప్పుడు దౌత్యం ఎక్కడ ఉంది? ఇప్పుడు హగ్లోమసీ (అందరినీ కౌగిలించుకోవడం) ఉంది. విదేశీ నాయకులు మోదీకి మంచి స్నేహితులని చూపించడం, చిన్న దేశాలను అవార్డులు, పతకాలు ఇవ్వమని అడుగుతారు. ఇది మన విదేశాంగ విధానానికి మంచిది కాదు. ఇది దేశాన్ని బలహీనపర్చింది. ఇక వ్యక్తులను అప్రతిష్టపాల్జేసే విషయంలో ప్రధానికి ఎవరూ సాటి లేరు. ప్రధానిని ఎవరైనా ప్రశ్నించినా లేదా విమర్శించినా ఆయన బాధితుడిగా మారి రాజకీయాలు చేస్తారు. ఆయన ఇతరులను ప్రశ్నిస్తారు. జోకులు వేస్తారు. అవమానకరమైన మాటలు ఉపయో గిస్తారు. కానీ ఎవరైనా ఆయన్ని ప్రశ్నిస్తే మా త్రం ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తారు" అని జైరా ం రమేశ్ పేర్కొన్నారు.